జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php


**కావలెను**

స్నేహ గ్రూప్, హైదరాబాద్ నందు పనిచేయుటకు
మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
నెలకు రూ.15,000/- జీతం,
ట్రావెలింగ్ అలవెన్సు, ఇన్సెంటివ్ ఇవ్వబడును.
ఆసక్తి గలవారు మీ వివరాలని
ఈ క్రింది నెంబర్ కి వాట్సాప్ చేయగలరు.
7660027683, 91549 58315

సంపుటి 7 సంచిక 247 | హైదరాబాద్, నవంబరు 17 శుక్రవారం 2023 | 8 పేజీలు | వెల : 5.00

## కాంగ్రెస్‌కు ఓటేసి ఆగం కావద్దు..

### ఆదిలాబాద్ ప్రజాశీర్వాదసభలో కేసీఆర్



ఆదిలాబాద్: మంది మాట పట్టుకొని మార్మానం పోతే.. మళ్లొచ్చే వరకు ఇల్లు కాలిపోయిందని పెద్దలు చెప్పారని.. కాంగ్రెస్ ను నమ్మి ఓటేస్తే పరిస్థితి అలానే ఉంటుందని అన్నారు సీఎం కేసీఆర్. ఆదిలాబాద్ లో ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొన్న ఆయన కాంగ్రెస్ పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. మూడేళ్లు కష్టపడి ధరణిని తీసుకువచ్చామని, బాధ్యత లేకుండా దాన్ని తీసివేస్తామంటున్నారని ధరణి తీసేస్తే.. మళ్లీ ఒకరి భూమి మరొకరికి అవుతుందని, కోర్టు కేసులు పెరుగుతాయని, వీఆర్వో వ్యవస్థ వస్తుందని రైతు బంధులో లంచాలు అడుగుతారని చెప్పారు కేసీఆర్. ఏ ఆఫీసుకి వెళ్లకుండా ధరణితో రైతుల అకౌంట్లలో డబ్బులు వచ్చిపడుతున్నాయని, కాంగ్రెస్ వాళ్లు ధరణిని తీసివేస్తే మొదటికే మోసం వస్తుందన్నారు. కైలాసం ఆటలో పెద్దపాము మింగినట్లవుతుందని చెప్పారు. కటీఆర్ రియాక్షన్ ఇదే.! వీళ్ల అయ్య కొనిస్తాడా..? రైతులకు రోజుకి మూడు గంటలు కరెంటు సరిపోతుందని అంటున్న కాంగ్రెస్ నాయకులు 10హెచ్.పి. మోటర్లు పెట్టుకోవాలని సలహా ఇస్తున్నారని, ఆ మోటర్లు వీళ్ల అయ్య కొనిస్తాడా అని ప్రశ్నించారు సీఎం కేసీఆర్. ఇది పెద్ద ప్రమాదానికి సంకేతం అన్నారని, పొరపాటున కాంగ్రెస్ నాయకులకు ఓట్లు వేస్తే.. కరెంటు కట్ అవుతుందని, అదేంటని ప్రశ్నించేందుకు కూడా రైతులకు హక్కు ఉండదన్నారు. చావునోట్లో తలకాయపెట్టి తెచ్చుకున్న తెలంగాణను ఇలాంటివారి చేతుల్లో పెడదామా అని ప్రశ్నించారు. కేటీఆర్ కరెంటు కావాల్నా? కాంగ్రెస్ కావాల్నా?.. రైతుబంధు కావాల్నా? రాబందు కావాల్నా? ఏది కావాలో నిర్ణయం చేయాలి అని ప్రజలకు పిలుపునిచ్చారు సీఎం కేసీఆర్. గ్రామాల్లో ఈ విషయాలపై చర్చ పెట్టాలన్నారు. మనం ఎవరికి ఓటు వేస్తున్నాం, వారి వెనక ఏ పార్టీ ఉంది, ఆ పార్టీ ఎలాంటిది అని ఆలోచించాలన్నారు. (మిగతా 2లో..)

## డబ్బులు తీసుకోండి..!

## కానీ మాకు మాత్రమే ఓటేయండి

- బహిరంగ సభలలో బరితెగిస్తున్న నాయుకులు.
- ఎన్నికల నిబంధనలకి నీళ్లొదిలేసిన పార్టీలు
- అవినీతి రహిత ఎన్నికల నిర్వహణ పై వీరికి చిత్తశుద్ధి ఏది




( తెలంగాణ లో గెలవడం కోసం కర్నాటక నుంచి కాంగ్రెసొళ్ళ కు డబ్బు సంచులు వస్తున్నాయి. బరాబర్ వాళ్ళు ఇచ్చిన డబ్బులు తీసుకుని ఓటు మాత్రం మాకేవేయాలి. సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే మళ్ళీ కేసిఆర్ గెలవాలి : ప్రజా ఆశిర్వాద సభలలో బిఆర్ఎస్.

ప్రాజెక్టుల పేరుతో రాష్ట్రాన్ని దోచుకున్నారు. అవినీతి పాలన అంతం చేయాలి. మళ్ళీ డబ్బులు పెట్టి గెలవాలని బిఆర్ ఎస్ వాళ్ళు చూస్తున్నారు. వాళ్ళు ఇచ్చే డబ్బులు తీసుకోండి ఓటు మాత్రం కాంగ్రెస్ పార్టీకే వేయండి.: విజయ భేరి బహిరంగ సభలలో కాంగ్రెస్.

పలు సమావేశాలలో బిజేపి నాయకులు, ఇతర పార్టీలకు చెందిన పలువురు నాయకులు కూడా ఎదుటి పార్టీ ఇచ్చే రూపాయలు తీసుకుని మాకు మాత్రమే ఓటు వేయాలని కోరుతున్నారు. కానీ డబ్బు లు తీసుకుని ఓటు వేయకూడదు అని ఎవరూ చెప్పడం లేదు. )

**కామెర వెంకటస్వామి**
**బ్యూరో మంచిర్యాల.**

అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో కులము, డబ్బు మాత్రమే ప్రముఖ పాత్ర వహిస్తున్నాయి. రాజకీయాలు చాలా నీచమైన స్థాయిలోకి దిగజారిపోయాయి. బహిరంగ సభలలో నాయకులు నిస్సిగ్గు గా డబ్బులు తీసుకుని ఓటు వేయాలని కోరుతున్నారు. ఎన్నికల్లో బాగా ఖర్చు పెట్టగల వ్యక్తులను మాత్రమే పార్టీ అభ్యర్థులుగా ఎన్నికవుతు న్నారు. అవినీతి కూడా కొల మానంలో లేదు. అభివృద్ధికి కృషి చేసిన అభ్యర్థులను కూడా ఓడించిన నియోజక వర్గాలు ఉన్నాయి . రాజకీయనేతల ప్రవర్తన ఈ వ్యవస్థ మారాలి. ఎన్నికల నిబంధనలు అందురూ పాటించాలి. ఎన్నికల్లో డబ్బు, మద్యం, ప్రలోభాలు అరికడితే అవినీతి రహిత సమాజ నిర్మాణం సాధ్యం అవుతుంది.

**ఎన్నికల నియమావళి నిబంధనలు ఒకసారి పరిశీలిస్తే...**

పార్టీలు, నేతలు అభ్యర్థులు జాతి, కుల, మత, ప్రాంతీయపరమైన విద్వేషాలు రెచ్చగొట్టేలా ప్రవర్తించకూడదు. ఇతర రాజకీయ పార్టీలను విమర్శించేటప్పుడు వాటి గత చరిత్రను, ఇంతకు ముందు పనితీరును మాత్రమే దృష్టిలో ఉంచుకోవాలి. ప్రజా జీవితంతో సంబంధంలేని, వ్యక్తిగత దూషణలు చేయకూడదు. రాజకీయ ప్రకటనల ద్వారా కుల, మత పరమైన అభ్యర్థనలు చేయకూడదు. మసీదులు, చర్చిలు, దేవాలయాలు, ఇతర ప్రార్థన, పవిత్ర స్థలాల్లో ఎన్నికల ప్రచారం చేయకూడదు. ఓటర్లకు లంచాలు ఇచ్చి ప్రలోభాపెట్టడం, బెదిరించడం, ఒకరి స్థానంలో మరొకరిని ఓటరుగా వినియోగించుకోవడం చేయకూడదు, పోలింగ్‌స్టేషన్‌కు 100 మీటర్ల పరిధిలో ప్రచారం నిర్వహించడం వంటివి చేయరాదు. గడువు దాటాక కూడా ప్రచారం చేయడం, పోలింగ్ స్టేషన్‌కు ఓటర్లను తీసుకు రావడం, తిరిగి తీసుకు వెళ్లడం... వంటివి నిషిద్ధం.



ఎన్నికల నియమావళి పాటించాలి

(మిగతా 2లో..)

## నేడు కాంగ్రెస్ మేనిఫెస్టో..

### విడుదల చేయనున్న ఏఐసీసీ చీఫ్ ఖర్గే



హైదరాబాద్, : రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా.. 6 గ్యారంటీలే ప్రధాన అస్త్రంగా దూసుకుపోతున్న కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళిక (మేనిఫెస్టో) విడుదల చేయనుంది. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు (ఏఐసీసీ) మల్లికార్జున ఖర్గే శుక్రవారం ఇక్కడి గాంధీభవన్ లో ఏర్పాటు చేస్తున్న ప్రత్యక కార్యక్రమంలో ఎన్నికల ప్రణాళికను ప్రకటించ నున్నారు. ప్రస్తుతం ఉన్న ఆరు గ్యారంటీలకు అనుబంధంగా తెలంగాణ కాంగ్రెస్ మేనిఫెస్టో ను ప్రకటించనున్నా రు. ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేయడంతో పాటు పారదర్శకంగా నియామక ప్రక్రియ చేపట్టనున్నట్లు మేనిఫెస్టోలో పొందుపర్చారు. ధరణిని తీసేసి, దాని స్థానంలో భూమాత (గతంలో భూ భారతి) పోర్టల్ ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. గ్రామ పంచాయితీ వార్డు సభ్యులకు గౌరవ వేతనం చెల్లింపు రేషన్ డీలర్లకు గౌరవ వేతనంతో పాటు కమీషన్ చెల్లించే హామీ ఇవ్వనున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై హైకోర్టు సిట్టింగ్ న్యాయమూర్తితో విచారణ హామీతో పాటు టీచర్ల ఖాళీల భర్తీకి మెగా డీఎస్సీని నిర్వహిస్తామని ప్రకటించనుంది. అమ్మ హస్తం పేరుతో తొమ్మిది నిత్యావసర వస్తువుల పంపిణీ చేయనున్నట్టు (మిగతా 2లో..)

## బిజెపితో ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ చీకటి ఒప్పందం...!




హైదరాబాద్, : రాజాసింగ్‌పై పోటీ వద్దన్న అసదుద్దీన్..! గోషామహల్ నుంచి కరుడు గట్టిన హిందుత్వవాది, బీజేపీ అభ్యర్థి రాజాసింగ్ బరిలో ఉన్నారు. కాషాయం పార్టీ అంటేనే ఒంటి కాలిపై లేచే అసదుద్దీన్.. ఇవాళ రాజాసింగ్‌పై అభ్యర్థిని ఎందుకు నిలబెట్టలేదనే చర్చ జోరుగా జరుగుతోంది. హైదరాబాద్‌లో ఎంఐఎం పార్టీ డామినేషన్ గురించి ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. హైదరాబాద్ పార్లమెంట్ పరిధిలో ఏ అభ్యర్థిని నిలబెట్టినా అలవోకగా గెలుస్తారు. అలాగే ఆయా నియోజకవర్గాల్లో ఇతర పార్టీలు ప్రచారం చేయడానికి కూడా ఎంఐఎం ఒప్పుకోదు. హైదరాబాద్‌లో ఇంత పట్టున్న ఎంఐఎం.. గోషామహల్‌లో పోటీ చేయకపోవడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. గోషామహల్ నుంచి కరుడు గట్టిన హిందుత్వవాది, బీజేపీ అభ్యర్థి రాజాసింగ్ బరిలో ఉన్నారు. కాషాయం పార్టీ అంటేనే ఒంటి కాలిపై లేచే అసదుద్దీన్.. (మిగతా 2లో..)

## యూపీలో గంటల వ్యవధిలో రెండు రైళ్లలో మంటలు

**29 మందికి తీవ్ర గాయాలు,**
**ఢిల్లీ నుంచి బిహార్ వెళుతున్న రైళ్లలో మంటలు**



ఇటావా: ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఇటావా జిల్లాలో ఢిల్లీ నుంచి బిహార్ వెళ్తున్న ఢిల్లీ- దర్భంగా ఎక్స్‌ప్రెస్‌లో మంటలు చెలరేగిన విషయం తెలిసిందే. ఈ ఘటన జరిగిన గంటల వ్యవధిలోనే అదే జిల్లాలో మరో రైల్లో మంటలు కలకలం రేపాయి. ఢిల్లీ నుంచి బిహార్‌లోని సహర్సా వెళ్తోన్న వైశాలి ఎక్స్‌ప్రెస్‌లోని ఎస్‌-6 బోగీ కాలిపోయింది. గురువారం తెల్లవారుజామున చోటుచేసుకున్న ఈ ప్రమాదంలో.. మొత్తం 21 మందికి గాయాలయ్యాయి. ఈ మేరకు సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని ఎస్-6 కోచ్‌లోని మంటలను ఆర్పేశారని పోలీసులు తెలిపారు. 21 మంది క్షతగాత్రులను హుటాహుటిన సమీపంలోని వివిధ ఆస్పత్రులకు తరలించినట్లు వెల్లడించారు. (మిగతా 2లో..)

## సుప్రీం ఆగ్రహించినా..

## మారని తమిళనాడు గవర్నర్ తీరు




తమిళనాడు : గవర్నర్లు ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులు కాదన్న విషయాన్ని గుర్తెరిగి.. ప్రభుత్వాలకు అనుకూలంగా నడుచుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించిన వారం రోజులకే తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్.రవి మరోసారి వివాదాస్పద నిర్ణయం తీసుకున్నారు. తమిళనాడులో బీజేపీ నియమించిన గవర్నర్ ఆర్.ఎన్.రవికి, స్టాలిన్ ప్రభుత్వానికి మధ్య తీవ్ర విభేదాలు నెలకొన్నాయి. చట్టసభల్లో ఆమోదించి పంపిన 12 బిల్లులను గవర్నర్ ఆమోదించకుండా తీవ్ర జాప్యం చేస్తుండటంతో స్టాలిన్ సర్కార్ ఆయనపై తీవ్ర విమర్శలు చేస్తోంది. పంజాబ్ రాష్ట్రంలో కూడా ఆప్ ప్రభుత్వం పంపిన బిల్లులను అక్కడి గవర్నర్ భన్వరిలాల్ పురోహిత్ పెండింగ్ లో పెట్టేశారు. గవర్నర్లు చట్టసభల్లో చేసిన బిల్లులను ఆమోదించడం లేదని ఇటీవల తమిళనాడు, పంజాబ్ ప్రభుత్వాలు సుప్రీంకోర్టుకు వెళ్లిన సంగతి తెలిసిందే. దీనిపై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు తమిళనాడు, పంజాబ్ గవర్నర్ల తీరును తప్పు పట్టింది. ప్రభుత్వాలు పంపిన బిల్లులను ఆమోదించకుండా ఇబ్బంది పెట్టడం అసంతృప్తికి గురి చేస్తోందని పేర్కొంది. ఇది తీవ్ర ఆందోళనకరమైన అంశమని పేర్కొన్న అత్యున్నత ధర్మాసనం చట్టసభలు ఆమోదించి పంపిన బిల్లులపై నిర్దేశిత సమయంలో నిర్ణయం తీసుకోవాలని గవర్నర్లను ఆదేశించింది. తెలంగాణ రాజకీయాల్లో వేలు పెట్టినందుకేనా? గవర్నర్ల తీరును సుప్రీంకోర్టు తప్పు పట్టిన వారం రోజుల్లోనే తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్. రవి మరో వివాదాస్పద నిర్ణయం తీసుకున్నారు. తమిళనాడు ప్రభుత్వం గవర్నర్ కు పంపిన 12 బిల్లుల్లో పది బిల్లులను గవర్నర్ వెనక్కి పంపారు. వీటిలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడిచే యూనివర్సిటీలకు వైస్ ఛాన్స్‌లర్లను నియమించడంలో గవర్నర్ కు ఉన్న అధికార పరిధిని తగ్గించడం ఒకటైతే, గత అన్నాడీఎంకే ప్రభుత్వంలోని మంత్రులను విచారించేందుకు అనుమతి కోరుతూ పంపిన బిల్లులు కూడా ఉన్నాయి. (మిగతా 2లో..)

**స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్**

SNEHA MACS | SNEHA CLUB — PAY BACK TO SOCIETY

(Regd. No.AMC/VSP/DCO/2008/2446 Dated 07-03-2008)

SNEHA GROUP OF ORGANISATIONS — SNEHA CLUB 23 YEARS CELEBRATIONS

**BENEFITS**

- Safe and confidential
- High rate of Interest On Deposits
- No Income Tax deduction on Interest Payment
- Financial growth to all
- Support Your Business
- Easy Sanction of loan to share holders
- Dividend paid to the Share holders (since 10 Years)

**Schedule of Interest Rates on Fixed & R.D.Accounts**

| Term | | General | Senior Citizens |
|---|---|---|---|
| 91 Days | - 179 Days | 8.25% | 8.75% |
| 180 Days | - 1 Year | 9.25% | 9.75% |
| 1Year | - 2 Years | 10.25% | 10.50% |
| 2 Years | - 3 Years | 10.50% | 10.75% |
| 3 Years | - 5 Years | 11.00% | 11.50% |
| Above 5 Years | | 12.00% | 12.50% |
| Saving Bank A/C | | 5.00% | 5.00% |
| Recurring deposit | | 6.00% | 6.50% |

**Money Multiplier Scheme**
Your valuable money is Double in **7 Years**
Minimum 10,000/- and above

**SPS**
సంవత్సరానికి 11.00% వడ్డీ ఇవ్వబడును. మీ డిపాజిట్ పై లభించే వడ్డీ

| | |
|---|---|
| రూ. 1,00,000/- | రూ. 11,000/- |
| రూ. 5,00,000/- | రూ. 55.000/- |
| రూ. 10,00,000/- | రూ. 1,10,000/-* |

*షరతులు వర్తిస్తాయి

ఆంధ్రప్రదేశ్ : విశాఖపట్నం : 0891-2791205,9246663046,7660027696 | చింతలపూడి : 7660027675
తెలంగాణ : హైదరాబాద్ : 040-23233989, 7660027682 | పొన్నూరు : 9618444604

ఆంధ్రప్రదేశ్ : డోర్.నెం.50-61-3, సీతంపేట, రాజేంద్రనగర్, విశాఖపట్నం-530016
తెలంగాణ : డోర్.నెం. 6-29+3,మూడవ అంతస్తు , దౌలత్‌ప్లాజ, లక్డీకాపూల్, హైదరాబాద్-500 004.
E-mail:snehamacsltd@gmail.com

## కాంగ్రెస్‌కు ఓటేసి ఆగం కావద్దు..

(మొదటి పేజీ తరువాయి)

ఆ పార్టీ గుణగణాలేంటి అని ఆలోచించి ఓటు వేయాలన్నారు కేసీఆర్. ఓటు వేరేవారికి వేసి జోగురామన్నను పని చేయమంటే ఎట్లా చేస్తాడని ప్రశ్నించారు. కత్తి ఒకరికి ఇచ్చి యుద్ధం ఇంకొకరిని చేయమంటే ఏం జరుగుతుంది..? మనకోసం ఎవరు యుద్ధం చేస్తారో వారి చేతిలోనే కత్తిపెడితే కథ నడుస్తుందన్నారు కేసీఆర్.

**నర్సాపూర్‌లో నిర్వహించిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభలో బుల్లెట్లు కలకలం**

నర్సాపూర్‌లో నిర్వహించిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభలో బుల్లెట్లు కలకలం సృష్టించాయి. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం సాయంత్రం కేసీఆర్ నర్సాపూర్ సభలో పాల్గొన్నారు. ఈ సభలో ఒక్కసారిగా బుల్లెట్లు బయటపడ్డాయి. కేసీఆర్ సభలో ప్రసంగిస్తుండగా అస్లాం అనే యువకుడు అనుమానాస్పందంగా తిరుగుతుండడంతో పోలీసులు ఆ యువకుడిని అదుపులోకి తీసుకున్నారు. అస్లాం నుంచి రెండు బుల్లెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అస్లాం సంగారెడ్డి జిల్లా రాయికోడ్‌కి చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. పోలీసులు అస్లాంను విచారిస్తున్నారు.

## యూపీలో గంటల వ్యవధిలో రెండు రైళ్లలో మంటలు

(మొదటి పేజీ తరువాయి)

గాయపడిన ప్రయాణికుల్లో 13 మందిని సైఫాయ్‌లోని ఆసుపత్రిలో చేర్చగా, ఏడుగురు జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రథమ చికిత్స అనంతరం ఒక ప్రయాణికుడిని డిశ్చార్జి చేసినట్లు వెల్లడించారు.అంతకుముందు.. బుధవారం సాయంత్రం ఢిల్లీ నుంచి బిహార్ వెళ్తున్న ఢిల్లీ- దర్భంగా ఎక్స్‌ప్రెస్‌లోని ఎస్‌-1 కోచ్‌లో ఉన్నట్టుండి మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో 3 బోగీలు దగ్ధమయ్యాయి. ఎనిమిది మంది స్వల్పంగా గాయపడ్డారు. అప్రమత్తమైన లోకో పైలట్ రైలును నిలిపేశారు.

## బిజెపితో ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ చీకటి ఒప్పందం...!

(మొదటి పేజీ తరువాయి)

ఇవాళ రాజాసింగ్‌పై అభ్యర్థిని ఎందుకు నిలబెట్టలేదనే చర్చ జోరుగా జరుగుతోంది. ఇదే విషయమై ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు అసదుద్దీన్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు ఆ పార్టీ సీనియర్ నేత ఖాజా బిలాల్. గోషామహల్‌లో తాను పోటీ చేస్తానంటే అసదుద్దీన్ వద్దన్నారని ఆయన ఆరోపించారు. టిక్కెట్ ఇవ్వనుందుకే రాజీనామా చేసినట్లు ప్రకటించారు. ముందస్తు ప్లాన్ ప్రకారమే బీజేపీ అభ్యర్థి రాజాసింగ్‌పై ఎంఐఎం అభ్యర్థిని ప్రకటించలేదని ఖాజా బిలాల్ ఆరోపించారు. గోషామహల్ స్థానంలో ఎంఐఎం పోటీ చేయకపోవడం వెనుక కుట్ర ఉందన్నారు. బీజేపీ, ఎంఐఎం పార్టీకి చీకటి ఒప్పందం ఉందని పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఆరోపిస్తున్నారు. రాజాసింగ్‌పై అభ్యర్థిని ఎందుకు నిలబెట్టలేదని ఆయన ప్రశ్నిస్తున్నారు. అసదుద్దీన్ ఓవైసీ ఉంది ముస్లింల కోసమా, బీజేపీ కోసమా అని మండిపడుతున్నారు. ఇక్కడ మరో ఆసక్తికరమైన విషయం ఏంటంటే గోషామహల్ అసెంబ్లీ పరిధిలో 80వేల వేల ముస్లిం ఓట్లు ఉన్నాయి. అయినా కూడా అభ్యర్థిని ఎందుకు నిలబెట్టలేదని ఎంఐఎం నేతలే ప్రశ్నిస్తున్న పరిస్థితి.

## సుప్రీం ఆగ్రహించినా.. మారని తమిళనాడు గవర్నర్ తీరు

(మొదటి పేజీ తరువాయి)

స్పష్టం చేసిన హైకోర్టు కాగా, గవర్నర్ తీసుకున్న తాజా నిర్ణయంపై తమిళనాడు ప్రభుత్వం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. గవర్నర్ చర్యపై శనివారం ప్రత్యేక అసెంబ్లీ సమావేశం నిర్వహించాలని తమిళనాడు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గవర్నర్ తిప్పి పంపిన బిల్లులను మరోసారి అసెంబ్లీలో ఆమోదించి ఆయనకే పంపనుంది. కేంద్రంలో బీజేపీ పెద్దల సూచనల మేరకే ఆర్.ఎన్. రవి డీఎంకే ప్రభుత్వానికి వ్యతిరేకంగా నడుచుకుంటున్నారని ఆ పార్టీ నాయకులు విమర్శిస్తున్నారు.

# డబ్బులు తీసుకోండి..! కానీ మాకు మాత్రమే ఓటేయండి

(మొదటి పేజీ తరువాయి)

ప్రశాంత గృహ జీవితాన్ని గడిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంది. దానికి భంగం కలిగేలా ప్రవర్తించకూడదు. ప్రజల ఇళ్ల ముందు నిరసన ప్రదర్శనలు చేయడం, పికెటింగ్‌లు చేయడం వంటివి నిబంధనలకు విరుద్ధం.అనుమతి లేకుండా ఇండ్ల పై ఎగరవేయడం, బ్యానర్లు కట్టడం, గోడలపై నినాదాలు రాయడం, పోస్టర్లు అతికించడం నిషిద్ధం.

**సభలు, సమావేశాలు**

పార్టీలు సభలు నిర్వహించాలనుకున్నప్పుడు ముందుగా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి. సభ నిర్వహణ ప్రదేశం, సమయం గురించి తప్పకుండా చెప్పాలి. దాన్ని బట్టి పోలీసులు శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ వంటి అవసరమైన ఏర్పాట్లు చేసుకుంటారు. సభలు, సమావేశాలు ఏర్పాటు చేయాలనుకునే చోట ఏమైనా నిషేధాజ్ఞలు ఉన్నాయా అని అభ్యర్థులు ముందుగానే తెలుసుకోవాలి. నిషేధాజ్ఞలు అమలయ్యే ప్రదేశాల్లోకి ప్రవేశించినప్పుడు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలి. లౌడ్‌స్పీకర్లు ఏర్పాటు చేయాలనుకుంటే ముందుగానే అనుమతి తీసుకోవాలి. సభలకు ఎవరైనా భంగం కలిగించేలా ప్రవర్తిస్తే... నిర్వాహకులు వారిపై నేరుగా దాడులకు పాల్పడకూడదు. పోలీసులకు సమాచారం అందించాలి. పార్టీలు.. ఊరేగింపులకు అధికారుల నుంచి ముందుగా అనుమతి పొందాలి. ఎప్పుడు మొదలవుతుంది? ఎక్కడి నుంచి మొదలవుతుంది? ఏ మార్గం గుండా వెళుతుంది? తదితర వివరాలన్నీ ముందే సమర్పించాలి. ఈ సమాచారాన్ని స్థానిక పోలీసులకూ అందించాలి. దాన్నిబట్టి వారు అవసరమైన ఏర్పాట్లు చేసుకుంటారు. ట్రాఫిక్‌కు ఇబ్బంది కలగకుండా నిర్వాహకులు ముందుగానే తగు జాగ్రత్తలు తీసుకోవాలి. ఊరేగింపు పొడవుగా ఉంటే, దాన్ని మధ్యలో విడగొట్టి కూడళ్ల వద్ద ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా చూడాలి. సమావేశాలు, ఊరేగింపులకు ఇతర పార్టీల నాయకులు, వారి అనుచరులు వాటికి భంగం కలిగించకూడదు. నిలదీయకూడదు. కరపత్రాలు పంచరాదు. .ఒకపార్టీ వేసిన పోస్టర్లను వేరే పార్టీ వారు తొలగించకూడదు. రెండు అంత కంటే ఎక్కువ పార్టీలు ఒకేదారిలో ఒకే సమయంలో ఊరేగింపు నిర్వహించాలనుకుంటే... ముందుగానే పోలీసులను సంప్రదించాలి. ఊరేగింపులు ఎదురెదురుగా రాకుండా, ట్రాఫిక్‌కు ఇబ్బంది కలుగకుండా పోలీసులు చర్యలు తీసుకుంటారు.

ఊరేంగింపులో మూడు కంటే ఎక్కువ వాహనాలు వాడితే ఎన్నికల వ్యయంలో చూపించాలి.

**అధికార పార్టీ..**

అధికార పార్టీ నేతలు అధికార దుర్వినియోగానికి పాల్పడకూడదు. పార్టీ పనులకు పాలన యంత్రాగాన్ని వినియోగించు కోకూడదు. అధికార పర్యటనలు, పార్టీ ప్రచార పర్యటనలు రెండూ కలిపి ఉండకూడదు. ముఖ్యమంత్రితో సహా ఎవరైనా సరే హెలికాప్టర్‌తోపాటు ఇతర ప్రభుత్వ వాహనాలను ఉపయోగించకూడదు. ఇంటి నుంచి కార్యాలయానికి, కార్యాలయం నుంచి ఇంటికి తప్ప మరే ఇతర పనులకు ప్రభుత్వ వాహనాలను ఉపయోగించకూడదు. సెక్యూరిటీ వాహనాల్లోనూ మూడు కంటే ఎక్కువ వాడితే దాన్ని ఎన్నికల వ్యయం కింద సంబంధిత పార్టీ చూపించాలి. ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నాటి నుంచి ఎన్నికల వ్యయం అమల్లోకి వస్తుంది. .ప్రభుత్వ వసతి గృహాలు, సభాస్థలిలు, హెలిప్యాడ్‌లు... తదితర సౌకర్యాలను కేవలం అధికారపార్టీ వారి వినియోగానికే కాకుండా ఇతర పార్టీలకూ అవకాశం కల్పించాలి. పత్రికల్లో, టీవీల్లో ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల ప్రచారానికి ప్రకటనలు ఇవ్వకూడదు. టీవీల్లో ప్రకటనలు ఇచ్చే ముందు దానికి సంబంధించిన సీడీని ఎన్నికల సంఘం ఏర్పాటు చేసిన కమిటీకి చూపించి, అనుమతి పొందాలి. ఎన్నికల నియమావళి వెలువడ్డాక ఎలాంటి గ్రాంట్లు, చెల్లింపులు చేయకూడదు.కొత్త పథకాలు ప్రకటించకూడదు. శంకుస్థాపనలు చేయకూడదు. రహదారుల నిర్మాణం, తాగునీటి వసతులపై హామీలు ఇవ్వకూడదు. యువత చైతాన్య వంతమై అధికారులకు సహాకరించాలి. అవినీతి రహిత ఎన్నికల కోసం కృషి చేయాలి.

## నేడు కాంగ్రెస్ మేనిఫెస్టో..

(మొదటి పేజీ తరువాయి)

ప్రకటించనుంది. పాత్రికేయుల సంక్షేమానికి మీడియా కమీషన్ ఏర్పాటు మెట్రోరైళ్లలో ఉచిత ప్రయాణం కల్పించనుంది.

మేనిఫెస్టోలో ఇవ్వనున్న హామిలివే !

ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల

పారదర్శకంగా నియామక ప్రక్రియ

విద్యార్థులందరికీ ఉచితంగా ఇంటర్‌నెట్ సదుపాయం

బడ్జెట్‌లో విద్యారంగానికి 15 శాతం నిధుల కేటాయింపులు

మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు రూ. 10 వేల వేతనం

మూతబడిన దాదాపు 6 వేల పాఠశాలల పున: ప్రారంభం

కొత్తగా 4 ట్రిపుల్ ఐటీల ఏర్పాటు

ఆరోగ్యశ్రీ పథకం పరిధిలోకి మోకాలి సర్జరీ

ప్రభుత్వ ఆసుపత్రులను ఆధునికీకరించి.. మెరుగైన వైద్య సేవలు

ధరణి స్థానంలో భూమాత పోర్టల్

భూ చహక్కుల సమస్యల పరిష్కరానికి ల్యాండ్ కమిషన్ ఏర్పాటు

పేదలకు పంపిణీ చేసిన 25 లక్షల ఎకరాలపై పూర్తి స్థాయి చహక్కులు

సర్పంచుల ఖాతాల్లో గ్రామ పంచాయతీ అభివృద్ధి నిధుల జమ

గ్రామ పంచాయతీ వార్డు మెంబర్లకు నెలకు రూ. 1500 గౌరవ వేతనం

ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు పెండింగ్ డీఏల చెల్లింపు

సీపీఎస్ రద్దు దాని స్థానంలో ఓపీఎస్

అమల్లోకి కొత్త పీఆర్సీ ఏర్పాటు చేసి.. 6 నెలల్లో అమలు

సీఎం క్యాంపు కార్యాలయంలో ప్రతిరోజూ 'ప్రజా దర్బార్' నిర్వచహణ

తెలంగాణ ఉద్యమవీరుల కుటుంబాలకు నెలవారీ గౌరవ పింఛను

ఉద్యమ అమరవీరుల కుటుంబానికి నెలకు రూ. 25 వేల పింఛను

ఉద్యమ అమరవీరుల కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం

తెలంగాణ ఉద్యమకారులపై ఉన్న అన్ని కేసులు ఎత్తివేత

ఉద్యమకారుల కుటుంబానికి 250 గజాల ఇంటి స్థలం

రైతులకు ఏకకాలంలో రూ. 2 లక్షల వరకు రుణమాఫీ

రైతులకు రూ. 3 లక్షల వరకు వడ్డీ లేని రుణాల పంపిణీ

వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్

అన్ని ప్రధాన పంటలకు సమగ్ర బీమా పథకం అమలు

దాదాపు 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలు భర్తీ

కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై సిట్టింగ్ హైకోర్టు జడ్జితో విచారణ

గ్రామ పంచాయతీలకు చెరువుల నిర్వహణ, మరమ్మత్తుల బాధ్యతలు

చెరువుల నిర్వహణకు గ్రామ పంచాయతీలకు తగినన్ని నిధులు

మెగా డీఎస్సీని ప్రకటించి.. 6 నెలల్లో ఖాళీ టీచర్ పోస్టుల భర్తీ

ఇవి కాకుండా..

సిటిజన్ చార్ట్‌కి చట్టబద్ధత, ధరణీ స్థానంలో భూ భారతి పోర్టల్, పసుపు కుంకుమ పథకం కింద ఒక లక్షతో పాటు తులం బంగారం, తెల్ల రేషన్ కార్డు కలిగిన వారికి సన్న బియ్యం పంపిణీ, అమ్మ హస్తం పథకం పేరుతో 9 నిత్యావసర సరుకుల పంపిణీ, ఆర్ఎంపీలకు గుర్తింపు కార్డు, రేషన్ డీలర్లకు గౌరవ వేతనం, వార్డు సభ్యులు గౌరవ వేతనం, ఎంబీసీలకు ప్రత్యేక కార్పొరేషన్ ట్రాన్స్ జెండర్లకు ఆటోలు, ప్రత్యేక సంక్షేమ పథకాలు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రత్యేక పథకం.

## కోనప్పకు ప్రవీణ్ గండం...

అదిలాబాద్, నవంబర్ 16,:తెలంగాణలో అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఒకటో నంబర్ నియోజకవర్గం సిర్పూర్.. కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని ఈ నియోజకవర్గానికి ప్రస్తుతం కోనేరు కోనప్ప ప్రాతినిథ్యం వహిస్తున్నారు. 2014 నుంచి ఆయనే ఎమ్మెల్యేగా ఉన్నారు. ఈసారి కూడా గెలిచి హ్యాట్రిక్ కొట్టాలని చూస్తున్నారు. కానీ, ఈసారి గెలుపు ఆయనకు నల్లేరు మీద నడక కాదంటున్నారు విశ్లేషకులు. మాజీ ఐపీఎస్ ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ రాజకీయాల్లో వచ్చి బీఎస్పీలో చేరారు. ఆయన సిర్పూర్ నియోజకవర్గంపై కన్నేశారు. రాష్ట్రంలో బీఎస్పీ బలంగా ఉన్న నియోజకవర్గం ఏదైనా ఉందా అంటే అది సిర్పూర్ అని చెప్పవచ్చు.దాదాపు ఏడాదిగా ఆర్ఎస్.ప్రమిణ్‌కుమార్ ఇక్కడ పనిచేస్తున్నారు. 2023లో ఇక్కడ గెలిచి తెలంగాణలో బీఎస్పీ బోణీ కొట్టాలని శ్రమిస్తున్నారు. ఆర్ఎస్పీ పనితీరు, ఆయన విజన్‌కు ఆకర్షితులై అనేక మంది ఇతర పార్టీల నేతలు బీఎస్పీలో చేరారు. దీంతో తనకు తిరుగు లేదనుకున్న కోనప్పకు టెన్షన్ మొదలైంది. అధికార పార్టీకి చెందిన నాయకులు, ఎమ్మెల్యే వైఖరి నచ్చని నాయకులు గులాబీ పార్టీకి గుడ్‌బై చెప్పి బీఎస్పీలో చేరారు. ఇది నచ్చని కోనప్ప తన గూండా రాజకీయానికి తెరలేపారన్న అభిప్రాయం స్థానికంగా వ్యక్తమవుతోంది.తాజాగా నామినేషన్ల ప్రక్రియ పూర్తయింది. దీంతో ప్రచారంలో అధికార బీఆర్ఎస్‌కు దీటుగా ఆర్ఎస్.ప్రమిణ్‌కుమార్ దూసుకుపోతున్నారు. ఎక్కడా తగ్గేదేలే అన్నట్లుగా పల్లెలను చుట్టేస్తున్నారు. ఈ నియోజకవర్గంలో సెటిలర్లు, గిరిజనులు, దళితులు ఎక్కువ. వీరి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని కోనప్ప అటవీ భూములను కబ్జా చేస్తూ అన్నదానం నిర్వహిస్తున్నారని అవగాహన కల్పిస్తున్నారు. ఓటర్లను చైతన్యవంతం చేస్తున్నారు. గిరిజనులు చదువుకోవాలని, పేదరికం దూకం కావాలంటే, వ్యాధులు దూరం కావాలంటే బడి, ఆస్పత్రి రావాలని పేర్కొంటున్నారు. దళిత సామాజిక వర్గానికి చెందిన ఆర్ఎస్పీ.. ఇక్కడి గిరిజనులు, దళిత ఓటర్లతోపాటు సిర్పూర్ పేపర్‌మిల్‌లో పనిచేస్తున్న వలస కార్మిక కుటుంబాలు, బెంగాలీ కుటుంబాలు తనకు మద్దతు ఇస్తారని లెక్కలు వేస్తున్నారు. బీఆర్ఎస్ సర్వేలో కూడా ఓటరు తీరు మారుతోందని, మార్పు కోరుకుంటున్నారని తేలింది. దీంతో తన పార్టీ నుంచి బీఎస్పీలో చేరినవారిపై కోనప్ప దాడులకు ఉసిగొప్పులుతున్నారు.

## లోకల్ లీడర్లకు భలే...భలే

హైదరాబాద్, నవంబర్ 15, :పోలింగ్‌కు మరోపక్షం రోజులు మాత్రమే మిగిలి ఉండటంతో అసెంబ్లీ ఎన్నికల బరిలో ఉన్న అన్ని పార్టీల అభ్యర్థులు దిగువ శ్రేణి నాయకులపై దృష్టిని సారించారు. సొంత పక్షానికి చెందిన వారు పక్క పార్టీల్లోకి వెళ్లకుండా చూసుకోవటంతోపాటు అవతలి పక్షాలకు చెందిన వారిని తమ వైపు తిప్పుకునేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు. దీని కోసం సామ, దాన, దండోపాయాలను ప్రయోగిస్తున్నారు. నాలుగు రాళ్ల సంపాదించుకోవడానికి ఇదే సువర్ణావకాశం అని భావిస్తున్న దిగువ శ్రేణి నాయకులు పలువురు తమకు ఎవరు ఎక్కువగా ముట్ట చెబితే వారికి అనుకూలంగా పని చేస్తున్నారు. ఇలా కొందరు ఇతర పార్టీల్లో ఉండి లోపాయికారిగా ప్రత్యర్థి పార్టీల అభ్యర్థుల కోసం పని చేస్తుండటం గమనార్హం.ఈసారి అసెంబ్లీ ఎన్నికల పోరు హోరాహోరీగా సాగుతున్న విషయం తెలిసిందే. హ్యాట్రిక్ పై గురిపెట్టిన బీఆర్ఎస్ తో పాటు ఈ సారి విజయం చేజిక్కించుకోవాలని భావిస్తున్న కాంగ్రెస్, బీజేపీలు కూడా ఆయా సెగ్మెంట్లలో బలమైన అభ్యర్థులను రంగంలోకి దింపాయి. ఈ క్రమంలో రాష్ట్రంలోని అత్యధిక శాతం అసెంబ్లీ స్థానాల్లో పోటీ నువ్వా నేనా అన్నట్లుగా కనిపిస్తుంది. ఈ నేపథ్యంలో ఆయా పార్టీల అభ్యర్థులు ఎలాగైనా సరే గెలుపు సాధించాలని అన్ని మార్గాల్లో ప్రయత్నాలు చేస్తున్నారు. దీని కోసం అడ్డూ అదుపు లేకుండా డబ్బు, మద్యం, గిఫ్టులు పంచి పెడుతున్నారు. అదే సమయంలో దిగువ శ్రేణి నాయకులు చేజారి పోకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు.ఎన్నికల సమరంలో దిగువ శ్రేణి నాయకుల పాత్ర కీలకమైందన్న విషయం అందరికీ తెలిసిందే. వార్డు మెంబర్లు, సర్పంచులు, ఎంపీపీలు, ఎంపీటీసీలతో పాటు ఆయా రాజకీయ పార్టీలకు చెందిన నియోజకవర్గాల ఇన్చార్జిలు తమ తమ ప్రాంతాల్లో ప్రభావం చూపే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. నిత్యం జనాల్లోనే ఉండే నేపథ్యంలో ఓటర్లతో వీరికి ప్రత్యక్ష సంబంధాలు ఉండటమే దీనికి కారణం. సరిగ్గా ఈ కారణం వల్లే ప్రస్తుతం అసెంబ్లీ ఎన్నికల బరిలో ఉన్న ఆయా పార్టీల అభ్యర్థులు వీరిపై దృష్టిని సారించారువార్డు మెంబర్లకు రూ. లక్ష నుంచి రూ. 2 లక్షలు, సర్పంచులకు రూ. 3 లక్షల నుంచి రూ. 5 లక్షలు, ఎంపీపీలు, ఎంపీటీసీలకు రూ. 4 నుంచి రూ. 6 లక్షల ప్యాకేజీలను అభ్యర్థులు ఆఫర్ చేస్తున్నట్టుగా సమాచారం. ఇక్కడ గమనించాల్సిన అంశం ఏమిటంటే ప్రత్యర్థి పార్టీలకు చెందిన దిగువ శ్రేణి నాయకులను సైతం తమ వైపు తిప్పుకోవడానికి అన్ని పార్టీల అభ్యర్థులు ప్రయత్నాలను ముమ్మరం చేయడం. ఫోన్‌లలో సంప్రదింపులు జరుపుతూ తమకు సహకరిస్తే ఎన్నికల్లో గెలిచిన తరువాత మీ పనులు చేసి పెడతామని చెబుతూ ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు.ఇదిలా ఉండగా తమతో బేరసారాలు మాట్లాడడానికి వస్తున్న వారిలో కొందరు దిగువ శ్రేణి నాయకులు మీకు అనుకూలంగా పని చేసేది లేదని తేల్చి చెబుతున్నట్టు సమాచారం. నమ్మిన పార్టీకి ద్రోహం చేయలేమని స్పష్టం చేస్తున్నట్లు తెలిసింది. ఇలాంటివారిని కొందరు అభ్యర్థులు బెదిరిస్తున్నట్టుగా తెలియవచ్చింది.

## సాధారణ మరియు స్లీపర్ తరగతి ప్రయాణీకుల సంఖ్యలో గణనీయమైన వృద్ధిని నమోదుచేసిన దక్షిణ మధ్య రైల్వే

సికింద్రాబాద్ : దక్షిణ మధ్య రైల్వే వివిధ వర్గాల ప్రయాణికులకు సేవలందించడంలో ముందంజలో ఉంది. జోన్ పరిధిలో అధిక సంఖ్యలో ప్రయాణికులకు రైలు సేవలను అందించడానికి, కొత్త రైళ్లను ప్రవేశపెట్టడం, ప్రత్యేక రైళ్లను నడపడం, అదనపు స్టాపేజ్‌లు మరియు కోచ్‌ల సంఖ్య పెంపుదల వంటి అనేక చర్యలను చేపట్టింది. దీని పర్యవసానంగా, దక్షిణ మధ్య రైల్వే ప్రయాణీకుల విభాగంలో గణనీయమైన వృద్ధిని సాధించింది మరియు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అనగా 2023-24 అక్టోబర్ వరకు సాధారణ మరియు స్లీపర్ తరగతి ప్రయాణీకుల సంఖ్యలో పెరుగుదలను నమోదు చేసింది.దక్షిణ మధ్య రైల్వే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి ఏడు నెలల్లో మొత్తం 15.75 కోట్ల మంది ప్రయాణికులకు రవాణా సౌకర్యాన్ని అందించింది. ఇది జోన్ మొత్తం ప్రయాణికుల సంఖ్యలో 90.9%. ఇందులో జనరల్ %ఠ% స్లీపర్ కోచ్‌లలో ప్రయాణించిన వారి సంఖ్య 14.32 కోట్లు మరియు ఎసి కోచ్‌లలో ప్రయాణించిన వారి సంఖ్య 1.43 కోట్లు . ఇది గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే జోన్‌లో నాన్ ఏసీ కోచ్‌లలో 1.01 కోట్లు మరియు ఏసీ కోచ్‌లలో 27 లక్షల అదనపు ప్రయాణికులు రాకపోకలు సాగించారు. దక్షిణ మధ్య రైల్వే గమ్యస్థానాల వారీగా మరియు పండుగల వంటి ప్రత్యేక సందర్భాలలో ప్రయాణీకుల అధిక డిమాండ్ ఉన్న మార్గాలను





నిరంతరం పర్యవేక్షిస్తోంది. దీని ప్రకారం, వివిధ ప్రాంతాల నుండి వచ్చే ప్రయాణికుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే రోజుకు 664 రైళ్లను నడిపింది. రోజు వారీగా నడపబడుతున్న మొత్తం రైళ్లలో, 349 మెయిల్/ఎక్స్ ప్రెస్ రైళ్లుబీ 209 ప్యాసింజర్ ప్రత్యేక రైళ్లు మరియు 106 ఎమ్.ఎమ్.టి.ఎస్. రైలు ఉన్నాయి. భారతీయ రైల్వేలు జాతీయ స్థాయిలో ప్రస్తుతం దేశవ్యాప్తంగా రోజుకు 10,748 రైళ్లను నడుపుతోంది. సాధారణ మరియు స్లీపర్ క్లాస్ కోచ్‌లలో మొత్తం 372 కోట్ల మంది ప్రయాణికులను వారి వారి గమ్యస్థలాలకు చేరవేసింది. అదే సమయంలో 18.2 కోట్ల మంది ప్రయాణికులు ఏసీ కోచ్‌లలో ప్రయాణించారు. గత ఆర్థిక సంవత్సరం ఇదే సమయంతో పోల్చినప్పుడు, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అక్టోబర్ వరకు 38 కోట్ల మేర ప్రయాణికులు నాన్ ఎసి కోచ్‌లలో (సాధారణ %ఠ% స్లీపర్) మరియు 3.1 కోట్ల మేర ప్రయాణికులు ఎసి కోచ్‌లలో అదనంగా ప్రయాణించారు


## షార్ట్ సర్క్యూట్‌తో ఫర్నిచర్ ధ్వంసం

**జీవనోపాధిని కోల్పోయిన రజక కుటుంబం.**
**బాధితుడుని ఆదుకుంటానని హామీ ఇచ్చిన అల్లవాడ ఎంపిటిసి సత్యనారాయణ చారి.**




చేవెళ్ల నవంబర్16 (ప్రజాపాలన):షార్ట్ సర్కిల్ తగిలి ఇస్త్రీ డబ్బా లో ఉన్న ఫర్నిచర్ ధ్వంసం అయిన ఘటన పమెన గ్రామంలో చోటుచేసుకుంది. చేవెళ్ల మండలంలోని పామెన గ్రామానికి చెందిన చాకలి శంకరయ్య ఇస్త్రీ చేస్తూ జీవనం సాధించేవాడు. గురువారం రోజు లాగానే బట్టలను చేస్తుండగా ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ వల్ల ఇస్త్రీ డబ్బాలోని ఫర్నిచర్ పూర్తిగా కాలిపోయింది. శంకరయ్య కుటుంబం జీవనాధారమైన ఇస్త్రీ డబ్బా కాలిపోవడంతో కన్నీరు మున్నీరయ్యారు. విషయం తెలుసుకున్న అల్లవాడ ఎంపీటీసీ సభ్యులు కమ్మరి సత్యనారాయణ చారి పరామర్శించి అతని బాధితుడికి ధైర్యం చెప్పారు. అలాగే తన స్వంత ఖర్చులతో ఫర్నిచర్ ఇప్పిస్తానని హామీ ఇచ్చి ధైర్యం చెప్పారు.

## బిఆర్ఎస్ లోకి చేరికలు



సంగారెడ్డి,ప్రజాపాలన ప్రతినిధి: బిఆర్ఎస్ ప్రభుత్వ పథకాలకు, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై కంది మండలం జూల్ కల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నేతలు, కార్యకర్తలు భారీగా బిఆర్ ఎస్ లో చేరారు. గురువారం కాంగ్రెస్, బీజేపీ లకు చెందిన పలువురు నాయకులు సంగారెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థి చింత ప్రభాకర్ సమక్షంలో కంది మండల కేంద్రంలో పార్టీలో చేరారు. వారికి చింత ప్రభాకర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అంతకుముందు కంది మండలంలోని చిమ్నా పూర్, చిమ్నా పూర్ తాండ, కంది గ్రామాల్లో సంగారెడ్డి నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి చింత ప్రభాకర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

## రాజేశ్వరరావు దేశ్ పాండేను కలసిన మంత్రి హరీష్ రావు



సంగారెడ్డి,ప్రజాపాలన ప్రతినిధి: బిజెపి పార్టీకి రాజీనామా చేసిన రాజేశ్వరరావు దేశ్ పాండేను మంత్రి హరీష్ రావు గురువారం కలిశారు. సంగారెడ్డి నియోజకవర్గం కొండాపూర్ మండలం మల్లేపల్లి గ్రామంలోని రాజేశ్వరరావు దేశ్ పాండే నివాసంలో మంత్రి హరీష్ రావు ఆయనతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు దేశ్ పాండే అనుచరులు మంత్రి హరీష్ రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి మంత్రి గులాబీ కండువాలు కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు.

## బహుజన్ ముక్తి పార్టీని భారీ మెజార్టీతో గెలిపించడి



సంగారెడ్డి ప్రజాపాలన ప్రతినిధి: బహుజన్ ముక్తి పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని బహుజన్ ముక్తి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పల్పనూరి శేఖర్ ప్రజలను కోరారు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో బహుజన్ ముక్తి పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు దాస్ రామ్ నాయక్, బహుజన్ ముక్తి పార్టీ నేషనల్ జనరల్ సెక్రెటరీ మొహమ్మద్ ఫైముద్దీన్ హాజరయ్యారు. స్థానిక సి ఎస్ ఐ చర్చి వద్ద ప్రారంభమై ర్యాలీ సంగారెడ్డి కొత్త బస్టాప్ మీదుగా అంబెద్కర్ విగ్రహం వరకు కొనసాగింది. ఈ సందర్బంగా పల్పనూరి శేఖర్ మాట్లాడుతూ సమాజానికి తాను అందించిన సేవలను గుర్తించి పార్టీ టికెట్ కేటాయించినందుకు బహుజన ముక్తి పార్టీ జాతీయ నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. గతంలో నియోజకవర్గాన్ని పాలించిన నాయకులు ప్రజల్ని పూర్తిగా విస్మరించారని, ప్రజల సమస్యల్ని పట్టించుకోకుండా గాలికి వదిలేశారని ఆరోపించారు. సంగారెడ్డి నియోజకవర్గానికి వాళ్ళు చేసిన అభివృద్ధి ఏంటని ప్రశ్నించారు. అలాగే ప్రజలకు సేవ చేస్తామని గెలుపొందిన ఈ నాయకులు ప్రజలకు అందుబాటులో లేకుండా, ప్రజా సమస్యల్ని పట్టించుకోలేదని అన్నారు. సంగారెడ్డి నియోజకవర్గం ప్రజలు మీ అమూల్యమైన ఓటు బహుజన్ ముక్తి పార్టీ మంచం గుర్తు కి వేసి బారీ మెజార్టీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నుమాన్,రెహాన్, అబ్దుల్ ఖాదర్, నరేష్, ప్రవీణ్, వెంకట్ రెడ్డి, అజర్, అబ్దుల్ ఖరీమ్, మజర్, పప్పు, రమేష్, కళ్యాణ్, అనంతయ్య తదితరులు పాల్గొన్నారు.

# నాన్న బాటలో నడుస్తా... చెన్నూర్ అభివృద్ధికి కృషి చేస్తాం..

**బాల్క సుమన్ ఇక్కడి వనరులను, సంపదను దోచుకోవడాని వచ్చాడు.**

**తూతూ మంత్రంగా పనులు చేసి, అభివృద్ధి పేరుతో వెయ్యి కోట్లు నొక్కేశారు.**

**నియంతను తరిమేయాలి, కాంగ్రెస్ తోనే చెన్నూర్ అభివృద్ధి.**

**విలేఖరుల సమావేశంలో చెన్నూర్ కాంగ్రెస్ వివేక్ వెంకటస్వామి.**



మంచిర్యాల బ్యూరో, నవంబర్ 16, ప్రజాపాలన: ప్రజల మనిషి గడ్డం వెంకటస్వామి (కాక ) ఇక్కడి ప్రాంత ప్రజల అభివృద్ధిని కాంక్షించి చూపించే వారు. ఆయన వారసునిగా నాన బాటలో నడుస్తా... చెన్నూర్ నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తా అని కాంగ్రెస్ పార్టీ చెన్నూర్ అభ్యర్థి వివెక్ వెంకటస్వామి అన్నారు. గురువారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివేక్ వెంకటస్వామి మాట్లాడారు. ఎమ్మెల్యే బాల్క సుమన్ ఇక్కడి వనరులను, సంపదను దోచుకోవడాని చెన్నూర్ కు వచ్చాడని , ఇక్కడి సంపదను కొల్లగొట్టాడని విమర్శించారు. నియోజకవర్గంలో తూతూ మంత్రంగా పనులు చేసి, అభివృద్ధి పేరుతో వెయ్యి కోట్లు నొకే?శారని విమర్శించారు. బిఆర్ఎస్ ఏలుబడిలో చెన్నూర్ ప్రజలు స్వేచ్ఛను కోల్పోయారని, ఇలాంటి నియంత ను జిల్లా నుంచి తరిమేయాలని కోరారు. కాంగ్రెస్ తోనే చెన్నూర్ నియోజకవర్గం లో అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో నిరుద్యోగుల కల నెరవేరలేదని అన్నారు. చాలా మంది పట్టభద్రులు నిరుద్యోగులుగానే ఉండిపోయారని పేర్కొన్నారు. అంతా డబ్బా కొట్టుకోవడం తప్పా బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏమీ లేదని అన్నారు. చెన్నూరు నియోజకవర్గంలో గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి గ్రామాల్లో కనిపిస్తుందని , బాల్క సుమన్ చేసిన అభివృద్ధి కాగితాలలో మాత్రమే ఉందని అన్నారు. జైపూర్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేసి 7000 మంది కి ఉద్యోగాలు కల్పించామని, పార్లమెంట్ మెంబర్ గా ఉన్నప్పుడు ప్రతి నియోజకవర్గంలో వారానికి ఒకటి రెండుసార్లు పర్యటించినట్లు తెలిపారు. పదవులు ఉన్నా లేకపోయినా తమ ట్రస్ట్ ద్వారా ప్రజల అవసరాలు తీర్చామని, ప్రజలకు ఎపుడు అందుబాటులో ఉన్నానని చెప్పారు. ఇంటికి నల్ల లేకపోతే మల్ల ఓట్లు అడగం అని కేసిఆర్ అన్నారు, మరి ఇప్పుడు ప్రతి ఇంటికి నల్ల ఎక్కడ ఉంది అని ప్రశ్నించారు. నియోజకవర్గంలో పూర్తి కాని రోడ్లు, వాటర్, డ్రైనేజ్ తో పాటు నిరుద్యోగం ఇవే కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. కార్మిక శాఖ మంత్రి వినోద్ చెన్నూరు ప్రాంత ఎమ్మెల్యేగా చేసినప్పుడు ఈ ప్రాంత బ్రిడ్జిలు నిర్మించాడని, అవి తన ఖాతాలో వేసుకొని ఇపుడు బాల్క సుమన్ గొప్పలు చెప్పుకుంటున్నాడని ఎద్దేవా చేశారు. బాల్క సుమన్ నియంతృత్వ పోకడలతో చెన్నూర్ ప్రజలు విసుగు చెందారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేస్తామని చెప్పారు. రెండు సార్లు బిఆర్ ఎస్ పార్టీ కి అవకాశం ఇచ్చిన ప్రజలు ఈసారి తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీ కి కృతజ్ఞతలు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ కి అధికారం ఇవ్వాలని పేర్కొన్నారు

**చెన్నూరు నియోజకవర్గంలో అభివృద్ధి కి ప్రత్యేక ప్రణాళిక.**

ప్రస్తుతం చెన్నూరు నియోజవర్గానికి ఎలా అభివృద్ధి చేయాలనే ఆలోచనలో తాను ముందుగా కొన్ని అంశాలపై స్పష్టత వచ్చేసిందని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో సింగరేణి కీలకం కాబట్టి. ఒక మైనింగ్ విద్యా సంస్థ ప్రారంభించే ఆలోచన ఉందని, యువకులకు స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్ నిర్వహించి వారిని పోటీ పరీక్షలకు సంసిద్ధులుగా చేయడం ద్వారా ఈ ప్రాంత నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు దొరుకుతాయని పేర్కొన్నారు, వ్యవసాయ క్షేత్రం, వ్యవసాయ రంగంలో చిన్న యూనివర్సిటీ, వ్యవసాయ ఆధారిత పంటలపై రీసెర్చ్ చేయడం ద్వారా ఈ ప్రాంత రైతంగానికి మేలు జరుగుతుందని తెలిపారు. సిరామిక్స్ టైల్స్ యూనిట్ ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. తమ హయాంలో రామగుండం ఫ్యాక్టరీ, జైపూర్ పవర్ ప్లాంట్, అంతేకాకుండా ఇంటర్సిటీ ట్రైన్స్ , అన్నిచోట్ల రైల్వే స్టాప్ రైల్వే ట్రైన్స్ చేశామని తెలిపారు. అనంతరం నాయకులు జనక్ ప్రసాద్ మాట్లాడుతూ....చెన్నూరు ఎమ్మెల్యే అసమర్థుడని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత జైపూర్ మెగా ప్లాంట్ 800 మెగా యూనిట్లకు పెంచి అభివృద్ధి చేపిస్తామని తెలిపారు. రిటైర్మెంట్ కార్మికులకు పెన్షన్ చాలా తక్కువగా ఉందని అది కూడా పెంచే ఆలోచనలో ఉన్నామని తెలిపారు.

## తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపికి సంపూర్ణ మద్దతు

**ఆర్.ఎల్.జె.పి జాతీయ ప్రధాన కార్యదర్శి జివి.మణిమారన్**




: కేంద్రంలోని ఎన్డిఏతో ఆర్.ఎల్.జెపి పొత్తు నేపథ్యంలో ప్రస్తుత తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపికి సంపూర్ణ మద్దతు ఇచ్చి గెలుపుకు కృషి చేస్తామని రాష్ట్రీయ లోక్ జనశక్తి పార్టీ(ఆర్.ఎల్.జె.పి) జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ఇంచార్జి జివి.మణిమారన్ ప్రకటించారు. ఈ మేరకు ఆపార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఇనుగాల భీమారావుతో కలసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీసీల ఆకాంక్షలను నెరవేర్చడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏనాడూ పట్టించుకోలేదన్నారు. రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తే బిసి వర్గానికి చెందిన నాయకుడిని ముఖ్యమంత్రిగా ప్రకటించడం శుభపరిణామం అన్నారు. వివిధ వెనుకబడిన తరగతులను ఒకే గొడుగు కిందకు చేర్చేందుకు బిజెపి దూకుడుగా ముందుకు సాగుతోందన్నారు. జాతీయ అధ్యక్షుడు పశుపతి కుమార్ పరాస్జీ ఆదేశాల మేరకు ఆర్ఎల్ జెపి దాని కార్యకర్తలు రాబోయే ఎన్ డిఏ ప్రతి అభ్యర్థి విజయం కోసం పని చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర నాయకులు పెండ్యాల నర్సింగ్ రావు, సమ్మయ్య, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, మధుసూధన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పోటీ చేయకుండానే డకౌట్ అయిన షర్మిల



హైదరాబాద్, నవంబర్ 16, :ఆమె ఓ మాజీ ముఖ్యమంత్రి బిడ్డ.. ప్రస్తుత ముఖ్యమంత్రి చెల్లి.. రాజకీయం ఆమెకు వెన్నతో ఎట్టిన ముద్ద. ఇదీ మొన్నటి వరకు షర్మిలపై ఉన్న అభిప్రాయం. కానీ ఇప్పుడు రాజకీయాల్లో ఎలాంటి నిర్ణయాలు తీసుకోకూడదో షర్మిలను చూస్తే అర్థమవుతుందని తెలంగాణ రాజకీయ నేతలు జాలి చూపిస్తున్నారు. కాంగ్రెస్ అడగకపోయినా మద్దతు ప్రకటించి ఎన్నికల బరి నుంచి వైదొలిగారు. ఇందుకు ఆమెకు కనీసం ఆ పార్టీ కృతజ్ఞతలు కూడా చెప్పలేదు. తనను కొన్ని చోట్ల అయినా ప్రచారానికి పిలుస్తారని ఆమె ఆశపడ్డారు. అసలు షర్మిల ప్రస్తావన తీసుకు రావడానికి కూడా కాంగ్రెస్ నేతలు అంగీకరించడం లేదు. ఇంకా చెప్పాలంటే అసలు వైఎస్ ప్రస్తావన వద్దనుకుంటున్నారు. వైఎస్‌పై తెలంగాణలో వ్యతిరేకత ఉందని ఆయన వల్ల కాంగ్రెస్‌కు నష్టమే కానీ.. మేలు ఉండదని అనుకుంటున్నారు. మరోవైపు షర్మిల తీసుకున్న నిర్ణయం బూమరాంగ్ అయిందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇటు కాంగ్రెస్ ఆదరించకపోగా, అటు సొంత పార్టీ లీడర్లు పార్టీని వీడారు. రేవంత్‌రెడ్డి వైఎస్సార్‌ను కీర్తించడానికి అంగీకరించడం లేదు. ఓ జాతీయ టీవీ చానల్ చర్చలో పాల్గొన్నప్పుడు.. వైఎస్‌ను గొప్పగా చెప్పడాన్ని అంగీకరించలేదు. ఆయనొక్కరే కాదని చంద్రబాబు, జైపాల్‌రెడ్డి, పీవీలు కూడా గొప్పేనని స్పష్టం చేశారు. వైఎస్ తెలంగాణను వ్యతిరేకించారని.. అవమానించారన్న అభిప్రాయం ప్రజల్లో ఉంది. పైగా షర్మిల తన పాదయాత్రలో ప్రచారం కోసం ఇష్టం వచ్చినట్లుగా అందర్నీ తిట్టారు. ఇది కూడా వివాదాస్పదమయింది. ఇప్పుడు షర్మిల నీడ కాంగ్రెస్‌పై పడితే.. అది తమకే నష్టమని కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు. అందుకే మద్దతు ప్రకటించినా కనీసం కృతజ్ఞతలు చెప్పడం లేదు. ప్రచారం చేయాలని అడగడం లేదుఇదిలా ఉంటే.. కాంగ్రెస్ నేత పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాత్రం షర్మిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఆమె నిర్ణయం మంచిదని అభినందించారు. కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వడం మంచి నిర్ణయం అని ఓ టీవీ చానెల్‌లో పేర్కొన్నారు. మిగతా నేతలెవరూ షర్మిల మద్దతుపై కనీసం స్పందించడం లేదు. దీంతో కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటించకుండా ఎన్నికల బరి నుంచి వైదొలిగినా షర్మిలకు కాస్త గౌరవం ఉండేదని ఇప్పుడు ఏదీ లేకుండాపోయిందని ఆమె అభిమానులు బాధపడుతున్నారు.

## అల్లూరి లోకేష్ ను సిఐటియు నుండి బహిష్కరణ

**సిఐటియు జిల్లా కమిటీ**



ఆసిఫాబాద్ జిల్లా నవంబర్ 16 (ప్రజాపాలన,ప్రతినిధి) : జిల్లాలో సిఐటియు అధ్యక్షుడిగా పలు బాధ్యతలో పనిచేసిన అల్లూరి లోకేష్ ను సిఐటియు నుండి బహిష్కరిస్తున్నట్లు సీఐటీయు జిల్లా అధ్యక్షుడు రాజేందర్, కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్, జిల్లా సహాయ కార్యదర్శి త్రివేణి, బాలకిషన్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఐటియు జిల్లా మాజీ అధ్యక్షుడు అల్లూరి లోకేష్ కార్మికులను చీల్చే ప్రయత్నం చేస్తున్నారని, సంఘాలను బలహీనపరిచే ప్రయత్నం చేస్తున్నారని, అన్నారు. సిఐటియు లోని పలు అనుబంధాల సంఘాల బాధ్యతల నుండి తొలగిస్తున్నామని, నేటి నుండి సిఐటియుకు అనుబంధ సంఘాలతో సంబంధం లేదని తెలిపారు. ఇట్టి విషయాన్ని జిల్లాలోని కార్మికులందరూ గమనించాలని కోరారు.

## మీడియా స్వేచ్ఛను కాపాడాలి

**(ఐజేయూ) జిల్లా అధ్యక్షులు రహమాన్**



ఆసిఫాబాద్ జిల్లా నవంబర్ 16 (ప్రజాపాలన,ప్రతినిధి) : మీడియా స్వేచ్ఛను కాపాడాలని టీయుడబ్ల్యూజే ( ఐజేయూ)జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రెహమాన్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో జాతీయ పత్రిక దినోత్సవాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రహమాన్ మాట్లాడుతూ రోజురోజుకు మీడియాపై దాడులు నిర్బంధాలు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల రక్షణ చట్టాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అక్రిడేషన్ కమిటీ మెంబర్ ప్రకాష్ గౌడ్, పాత్రికేయులు తారు, మేకల శ్రీనివాస్, దేవునూరి రమేష్ , సురేష్ చారి, రందాస్ , రాధాకృష్ణ చారి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కౌన్సిలర్ కోన ధని కుమార్ జన్మదిన వేడుకలు



మధిర నవంబర్ 16 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో కార్యాలయం ఘనంగా కౌన్సిలర్ కోన దని కుమార్ జన్మదిన వేడుకలు నిర్వహించి శుభాకాంక్షలు చెప్పిన మల్లు నందిని

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును సీఎల్పీ లీడర్ మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని సమక్షంలో కోన ధని కుమార్ కట్ చేశారు. అనంతరం పలువురు కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్, టివి రెడ్డి, యన్నం కోటేశ్వరరావు, సిద్ధంశెట్టి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
శుక్రవారం 17, నవంబరు 2023

# గవర్నర్ల ఒంటెత్తు పోకడలను అరికట్టాలి

చట్టసభలు ఆమోదించిన బిల్లులపై ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా గవర్నర్లు తొక్కిపట్టడం ద్వారా సమాఖ్యవాదం, ఎన్నికైన రాష్ట్రాల శాసనసభల అధికారాలు దెబ్బతీసేందుకు యత్నిస్తున్నారు. ఇందుకు అనుసరిస్తున్న అనేక మార్గాల్లో ఇదొకటి.రాజ్యాంగ నిబంధనల ప్రకారం, రాష్ట్రాల చట్టసభలు ఆమోదించిన బిల్లులు చట్టరూపం దాల్చాలంటే వాటికి గవర్నర్ ఆమోద ముద్ర వేయాల్సి వుంటుంది. రాజ్యాంగంలోని 200వ అధికరణ ప్రకారం, చట్టసభ ఆమోదించిన బిల్లుకు గవర్నర్ తన ఆమోదం తెలియజేయవచ్చు. లేదా అది ద్రవ్య బిల్లు కాకపోతే నిలుపు చేయవచ్చు. లేదా ఈ బిల్లు హైకోర్టు న్యాయ సమీక్ష అధికారానికి ముప్పు కలిగించేదిగా ఉందనో లేదా చిన్నబుచ్చుతోందనో అనుకుంటే ఆ ప్రతిపాదిత బిల్లును రాష్ట్రపతి పరిశీలన కోసం కొంత కాలం నిలిపివుంచవచ్చు.గవర్నర్ బిల్లుకు తన ఆమోదం తెలియచేయకుండా నిలుపు చేయాలనుకున్న పక్షంలో ఆ బిల్లును పున:పరిశీలించాలని అసెంబ్లీని కోరుతూ ఒక సందేశాన్ని జోడించి వెనక్కి పంపాలి. లేదా బిల్లుకు నిర్దిష్ట నిబంధనలు, సవరణలు ఏవైనా చేయాలనుకుంటే సూచించవచ్చు. ఒకవేళ ఆ బిల్లును అసెంబ్లీ తిరిగి పరిశీలించి మళ్ళీ ఆమోదించి పంపితే తన సమ్మతిని తెలపకుండా గవర్నరు ఇక ఎంతమాత్రం నిలుపుచేయరాదు. అంటే, దీనర్థం రాష్ట్రానికి రాజ్యాంగ అధిపతి అయిన గవర్నర్ ప్రజలచే ఎన్నికైన చట్టసభ పరిశీలించి తీసుకున్న నిర్ణయాన్ని తప్పనిసరిగా ఆమోదించాలి.మోడీ ప్రభుత్వ హయాంలో, ప్రతిపక్ష ప్రభుత్వాలు వున్న రాష్ట్రాల్లో అసెంబ్లీలు ఆమోదించిన బిల్లులకు ఆమోదం తెలియచేయకుండా గవర్నర్లు జాప్యం చేస్తూ మొత్తంగా రాష్ట్రాల హక్కులపై దాడి చేస్తున్నారు. కేరళలో గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్, అసెంబ్లీ ఆమోదించిన 8 బిల్లులను ఆమోదం తెలపకుండా తొక్కిపట్టారు. వాటిలో మూడు బిల్లులు రెండేళ్ళ నుండీ అలాగే పెండింగ్‌లో పడి ఉన్నాయి.. తమిళనాడులో, గవర్నర్ ఆర్.ఎన్.రవి 12 బిల్లులకు ఆమోద ముద్ర వేయకుండా నిలిపివుంచారు. పంజాబ్‌లో, గవర్నర్ భన్వరిలాల్ పురోహిత్ ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా ఏడు బిల్లులను తొక్కిపట్టారు. ఆమోదం తెలపకుండా అట్టిపెట్టుకున్న వాటిలో ప్రజారోగ్యం, వైస్ ఛాన్సలర్ల నియామక పద్ధతులు, ఉన్నత విద్య, లోకాయుక్త, సహకార సంఘాలకు సంబంధించిన బిల్లులు ఉన్నాయి. తొలుత గవర్నర్ నిష్క్రియాపరత్వంపై పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. ఆ తర్వాత కేరళ, తమిళనాడు ప్రభుత్వాలు దానినే అనుసరించాయి. "చట్టబద్ధ పాలన, ప్రజాస్వామ్య సుపరిపాలనతో సహా మన రాజ్యాంగం మౌలిక సూత్రాలను, పునాదులను నాశనం చేసేలా గవర్నర్ వ్యవహార శైలి వుంది. బిల్లుల ద్వారా అమలు చేయాలని భావిస్తున్న సంక్షేమ చర్యలకు సంబంధించి ప్రజల హక్కులను హరించేలా వుంది." అని స్పెషల్ లీవ్ పిటిషన్‌లో కేరళ ప్రభుత్వం పేర్కొంది.రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన ఏ బిల్లునూ వీటో చేసేందుకు గవర్నర్‌కు ఎలాంటి విచక్షణాధికారాన్ని రాజ్యాంగం కల్పించలేదు. అయితే, బిల్లును ఆమోదించే విషయంలో గవర్నర్‌కు ఎలాంటి నిర్దిష్ట కాలపరిమితిని కూడా రాజ్యాంగంలోని 200వ అధికరణ విధించలేదు. 'సాధ్యమైనంత త్వరగా' అనే పదాలను మాత్రమే ఉపయోగించింది. కానీ, గవర్నరు 'పాకెట్ వీటో' (ఆమోదించడం కానీ, తిరస్కరించడం కానీ చేయకుండా అలా తొక్కిపట్టి ఉంచడం)ను ఉపయోగించి. బిల్లులను పెండింగ్‌లో పెడుతున్నారు.గవర్నర్ పది బిల్లులకు ఆమోద ముద్ర వేయలేదంటూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తొలుత సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ వేసింది. గవర్నర్ ఆమోదం కోరుతూ పంపిన బిల్లులను సాధ్యమైనంత త్వరగా వెనక్కి పంపాలని, అంతేకానీ, రాష్ట్రాల అసెంబ్లీలు నిరవధికంగా వేచి వుండేలా వాటిని ఊరికే పెండింగ్‌లో పెట్టవద్దని ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్, జస్టిస్ పి.ఎస్.నరసింహాలతో కూడిన బెంచ్ ఏప్రిల్ 23న స్పష్టంగా ఆదేశించింది.అయితే, సుప్రీంకోర్టు జారీ చేసిన ఈ ఆదేశాలు కేరళ, తమిళనాడు, పంజాబ్ గవర్నర్లపై ఎలాంటి ప్రభావాన్ని చూపినట్లు కనిపించడం లేదు.సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైన తర్వాత మాత్రమే గవర్నర్లు పని చేయడం ఆరంభించరాదని పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వ పిటిషన్‌ను విచారించే సందర్భంగా నవంబరు 6వ తేదీన ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ వ్యాఖ్యానించారు. తాము ఎన్నికైన ప్రజా ప్రతినిధులం కాదన్న వాస్తవాన్ని గవర్నర్లు మరిచిపోరాదని కూడా ఆయన పేర్కొన్నారు. పంజాబ్ పిటిషన్‌తో పాటుగా కేరళ, తమిళనాడు ప్రభుత్వాలు దాఖలు చేసిన పిటిషన్లు కూడా నవంబరు 10న విచారించడానికి ప్రధాన న్యాయమూర్తి అంగీకరించారు.రాజ్యాంగంలోని 200వ అధికరణ నిబంధనల ప్రకారం రాష్ట్ర అసెంబ్లీలు ఆమోదించిన బిల్లులపై ఎలాంటి నిర్ణయం తీసుకోవడానికి ఈ రాష్ట్రాల గవర్నర్లు నిరాకరించడం పూర్తిగా రాజ్యాంగ విరుద్ధం. బిల్లుపై ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా గవర్నర్ నిరవధికంగా జాప్యం చేయడానికి రాజ్యాంగం అవకాశం కల్పించడం లేదు. పైగా 'సాధ్యమైనంత త్వరగా' అన్న పదం ఉపయోగించారంటేనే అనవసరమైన జాప్యం వుండకూడదన్నది స్పష్టమవుతోంది. వాస్తవానికి, 2020లో కేశం మేఘా చంద్ర సింగ్ కేసులో జస్టిస్ రోహింగ్టన్ నారిమన్ ఇచ్చిన తీర్పు ప్రకారం సహేతుకమైన సమయం అంటే మూడు మాసాలని పేర్కొన్నారు.ఎన్నికైన ప్రజా ప్రతినిధి అధికారాలను గవర్నర్ ఉపయోగించలేరని, రాజ్యాంగం ప్రకారం ఈ విషయంలో ఆయనకు విచక్షణాధికారాలు లేవని సుప్రీం కోర్టు ఇప్పటి వరకు చేసిన వ్యాఖ్యలు తేటతెల్లం చేస్తున్నాయి. రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన బిల్లుపై గవర్నర్ ఒక నిర్ణయం తీసుకోవడానికి సహేతుకమైన సమయం అంటే ఎంత అనేది నిర్వచించాల్సిన బాధ్యత సుప్రీం కోర్టుదే. మోడీ ప్రభుత్వ హయాంలో ఎన్నికైన రాష్ట్ర అసెంబ్లీ అధికారాలను పట్టించుకోకుండా గవర్నర్లు యథేచ్ఛగా వ్యవహరించే పద్ధతికి ఇక స్వస్తి పలకాల్సి వుంది.

# ఆర్థిక నేరగాళ్ల పై ప్రభుత్వ ఉదాసీనత పనికిరాదు

## సత్వర చెల్లింపులు చేపట్టి మదుపరులను ఆదుకోవాలి


దేశంలో సెబీ, ఆర్‌బీఐ నిబంధనలను పాటించని వివిధ సంస్థల అనుమతులను సమయానుసారంగా రద్దు చేస్తుంటారు. ఆర్థిక సంస్థలను పటిష్టపరిచేందుకు నిబంధనలను అమలుచేయని వాటికి మొదట నోటీసులు జారీ చేసి తర్వాత వివరణ తీసుకుని సంతృప్తి చెందని సందర్భాల్లో మాత్రమే ఆర్బీఐ తన కింద పనిచేసే సంస్థల రిజిస్ట్రేషన్లను రద్దు చేస్తుంది. గత నాలుగు సంవత్సరాలుగా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు వినియోగదారులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నా పట్టించుకోవడం లేదు.సహారా గ్రూప్‌కు చెందిన నాలుగు సహకార సంఘాల నిజమైన డిపాజిటర్లు న్యాయబద్ధమైన క్లెయిమ్‌ల సమర్పణ కోసం 'సహారా వాపసు పోర్టల్'ను కేంద్ర హోం మరియు సహకార మంత్రి అమిత్ షా ప్రారంభించి ఐదు నెలలు కావస్తున్నా ఇంతవరకు డిపాజిటర్లకు ఒక్క రూపాయ రాలేదు. సహారా గ్రూప్ ఆఫ్ కోఆపరేటివ్ సొసైటీల డిపాజిటర్లు ం సహారా క్రెడిట్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్, సహారాయన్ యూనివర్సల్ మల్టీపర్పస్ సొసైటీ లిమిటెడ్, హుమారా ఇండియా క్రెడిట్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ మరియు స్టార్స్ మల్టీపర్పస్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ద్వారా చట్టబద్ధమైన క్లెయిమ్‌ల సమర్పణ కోసం ఒక పోర్టల్ పెట్టి నాలుగు నెలలు అయింది, పోర్టల్ లో క్లెయిమ్ చేసుకోవడానికి డిపాజిటర్లు అష్టకష్టాలు పడుతున్నారు. బ్యాంక్ అకౌంట్ నెంబర్ ఆధార్ నంబర్ మొబైల్ నెంబర్ అన్నీ అనుసంధానం అయి ఉండాలి. డిపాజిట్ రిసిప్ట్, డిపాజిట్ అమౌంట్, తేదీ పొందుపరచాలి అందులో ఆధార్ పాన్ కార్డు డిపాజిట్ సర్టిఫికెట్ అప్లోడ్ చేయాలి చివరికి క్లెయిమ్ ఫార్మ్ సంతకం పెట్టి పంపాలి అప్పుడు అక్నాలెడ్జ్మెంట్ రిసిప్ట్ జెనరేట్ అవుతుంది. పది వేల లోపు డిపాజిటర్లకు చెల్లింపు చేస్తామని పోర్టల్ లో ఉంది. అంతకంటే ఎక్కువ డిపాజిట్ చేసిన వారికి ఎప్పుడు




చెల్లిస్తారు ఎక్కడ పొందుపరచలేదు. చాలా సంవత్సరాలుగా సహారా సహకార సంఘాల్లో డబ్బు చిక్కుకుపోయిన వారు ప్రతి రోజూ నరకం చూస్తున్నారు. ఇప్పుడు సహారా అధినేత సుబ్రతా రాయ్ చనిపోవడంతో ఆందోళన చెందుతున్నారు. పెట్టుబడిదారుల డిపాజిట్లను తిరిగి ఇచ్చే తీర్మానాన్ని నెరవేర్చే దిశగా ప్రభుత్వం వైపు నుంచి చలనం లేదు. సహారా ఇండియా పలు కంపెనీల కింద కోటాను కోట్లు వసూలు చేసి దొంగకు తేలుకుట్టిన చందంగా వ్యవహరిస్తున్నది. 2018 నుండి ఖాతాదారులకు చుక్కలు చూపిస్తున్నారు. సంవత్సరానికి ఒక సారి సుబ్రతో రాయ్ గారు ప్రజలకు పత్రికల ద్వారా సందేశం తప్ప డబ్బు ఎప్పుడు ఇస్తాడో తేల్చడు. ఎంబార్గో ఉంది, సెబీ ఉంది, రిజర్వ్ బ్యాంకు ఉంది అని కథలు చెబుతున్నారు. మీ డబ్బులు ఎక్కడికి పోవు, వారికి ఇంతటి విపత్కర పరిస్థితుల్లో కూడా వడ్డీ ఇస్తాము అంటున్నారే తప్ప ఎప్పుడు ఇస్తారు అని సమాధానం లేదు. సామాన్య ప్రజలు ఒకటి లేదా రెండు శాతం అధిక వడ్డీకి ఆశపడి సహారా లో పెట్టి నిరీక్షిస్తున్నారు. ఇప్పుడు భూమి మీద నూకలు చెల్లక ముందే తమ డబ్బు తమకు వస్తే చాలని అనుకుంటున్నారు. వీటిపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలకు ఉపక్రమిస్తే సహకార రంగం, ఆర్థిక రంగం పుంజుకునే అవకాశం ఉంది లేకపోతే ఆర్థిక రంగం కూలిపోయే ప్రమాదం దగ్గరలోనే ఉన్నది. దేశంలో సుమారు మూడు కోట్ల మంది పెట్టుబడిదారుల నుంచి సేకరించిన డబ్బులు ఐచ్ఛికంగా పూర్తిగా కన్వర్టిబుల్ బాండ్ల ద్వారా తిరిగి చెల్లించాలని 2011 లో సహారా ఇండియా రియల్ ఎస్టేట్ కార్పొరేషన్ లిమిటెడ్ మరియు సహారా హౌసింగ్ ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ను సెబీ ఆదేశించింది. సుదీర్ఘ అప్పీళ్లు మరియు క్రాస్ అప్పీళ్ల ప్రక్రియ తరువాత, ఆగస్టు 31, 2012 న సుప్రీంకోర్టు సెబీ ఆదేశాలను సమర్థించింది, పెట్టుబడిదారుల నుంచి సేకరించిన డబ్బులు 15 శాతం వడ్డీతో తిరిగి చెల్లించాలని రెండు సంస్థలను కోరింది. పెట్టుబడిదారులకు మరింత వాపసు ఇవ్వడానికి సహారా చివరికి, 24,000 కోట్లను సెబీకి జమ చేయమని కోరింది , సహారా పెట్టుబడిదారుల అందరికీ తమ పెట్టుబడి మొత్తాన్ని పూర్తి వడ్డీతో పొందుతామని, ఒక రోజు ఆలస్యం అయినప్పటికీ అదనపు వడ్డీ చెల్లించబడుతుందని సుబ్రతో రాయ్ హామీ ఇచ్చి నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు చలనం లేదు. సహారా మదుపుదారులు చాలా మంది డెబ్బై సంవత్సరాలు పై బడిన వారు ఎక్కువగా ఉన్నారు. రిటైర్ అయిన తరువాత వచ్చిన సొమ్మును బ్యాంకు లో, పోస్టల్ లో తక్కువ వడ్డీ ఉండడంతో సహారా లో ఇన్వెస్ట్ చేశారు. చాలా చోట్ల సహారా ఆఫీసులు తెరుచుకోవడం లేదు. కొంత మంది ఖాతాదారులు మృత్యువాత పడిన ఏమాత్రం కనికరం లేకుండా వ్యవహరిస్తున్నది. మెచ్యూరిటీ అయ్యి ఏండ్లు గడుస్తున్నా సరైన సమాధానం లేక మదుపరులు భయాందోళనకు గురవుతున్నారు. కావున సత్వరమే ప్రభుత్వం జోక్యం చేసుకొని ఖాతాదారులను ఇబ్బంది పాలు చేసిన సహారా యజమాన్యం పై మరియు స్థానిక కార్యాలయ సిబ్బందిని క్రిమినల్ కేసులు బనాయించి చర్యలకు ఉపక్రమించామని సహారా బాధితులు కోరుతున్నారు. సామాన్య మధ్య తరగతి ప్రజల సొమ్మును అప్పనంగా కాజేసిన మ్యూచువల్ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ, చిట్ ఫండ్ కంపెనీలు, ప్రైవేటు బ్యాంకులు, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ సంస్థల పై ప్రభుత్వాలు ఉదాసీనత ప్రకటిస్తే రాబోయే రోజులల్లో ఆర్థిక సంక్షోభం తప్పదు. ఇలాంటి ఆర్థిక నేరగాళ్లపై ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టకపోతే ప్రజలు తిరగబడతారు. ఆర్థిక నేరాలకు పాల్పడిన వారి ఆస్తులను అటాచ్ చేసి డిపాజిటర్లకు ఉపశమనం కలిగించి యావజ్జీవ కారాగార శిక్ష వేస్తే భవిషత్తులో ఎవరూ ఇలాంటి నేరాలకు సాహసించరు. ప్రజలు అధిక వడ్డీకి ఆశపడి తమ అవసరాలు తీరక ఆరోగ్య సమస్యలతో ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. మరికొందరు ఎంత రాసి పెట్టి ఉంటే అంత అవుతుంది అనే వేదాంత ధోరణిలో ఉన్నారు.

**డా. యం.సురేష్ బాబు**

# ఏం చేశారని ఈ 'ఎస్సీ ఎస్టీ' జపం!




వైసీపీ పరిపాలన మరో ఐదు నెలల్లో ముగిసిపోతున్న తరుణంలో ఆ పార్టీకి కర్త కర్మ క్రియ అయిన ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి నోట పదే పదే వినిపించే మాటలు: 'నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనారిటీ'. దీని అర్థం రాబోయే ఎన్నికల క్షేత్రంలో మరోమారు అధికారంలోకి రావటానికి ఆయన నమ్మకం పెట్టుకున్నది కింది కులాల ఓట్లపైనే. ఈ లక్ష్యసాధన కోసమే నవరత్నాల ద్వారా రూ.2 లక్షల 35 వేల కోట్లు బటన్ నొక్కి నేరుగా బడుగులకు అందేలా చేశానని, కింది కులాల వారికి సామాజిక న్యాయం అందజేశానని, అధికారంలో వాటా ఇచ్చానని చెబుతూ ఉంటారు. నిజానికి ముఖ్యమంత్రి వల్లె వేస్తున్నట్టుగా ఎస్సీలకు, ఎస్టీలకు, మైనార్టీలకు మేలు చేశారా? ఏం చేశారు? ఎలా చేశారు? తరచి చూస్తే ఈ ప్రశ్నలకు జవాబులు దొరకవు.ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన నాటి నుంచి దాదాపు ఆరు దశాబ్దాల కాల గమనంలో ఆయా ప్రభుత్వాలు దళిత, గిరిజనుల కోసం తీసుకువచ్చిన 27 రకాల సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిలిపివేశారు. బ్యాంకు లింకేజీ రుణాలు, భూమి కొనుగోలు పథకం, అంబేద్కర్ స్టడీ సర్కిల్ ఉచిత విద్య, విదేశీ విద్య, కార్పొరేషన్?లకు నిధులు వంటి వాటిని కానరాకుండా చేశారు. దళిత గిరిజనుల వాడల్లో తండాల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసంబీ రహదారులు, మంచి నీటి సౌకర్యం, పారిశుధ్యం వంటి పనుల కోసం కేటాయించాల్సిన సబ్ ప్లాన్ నిధులను కేటాయించలేదు. నాలుగేళ్లలో దాదాపు రూ.33 వేల కోట్లు దారి మళ్లించారని అంచనా. అన్ని కులాల వారికీ ఇచ్చే ఫించన్?లు, రైతు భరోసా, వైఎస్ ఆసరా, అమ్మ ఒడి వంటి పథకాలను మాత్రమే ఇస్తూ, ఇవే పథకాలను దళితులకు, గిరిజనులకు వర్తింపచేశారు. రాజ్యాంగపరమైన ప్రత్యేక పథకాలు అంటూ ఏమీ లేవని చెప్పకనే చెప్పారు. అమరావతిలో పనిచేస్తున్న 40వేల మంది పనివారలను వెళ్ళగొడితే నష్టపోయింది అత్యధికులు దళితులే. విశాఖ ఉక్కును అమ్మకం పెడితే అందులో రోడ్డున పడ్డదీ వారే. ప్రత్యేక హోదా తేలేకపోతే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కోల్పోయిందీ వారే. 'అమరాజా'ని వెళ్ళగొట్టినా, 'లులు'ను తరిమికొట్టినా, రాజధాని నిర్మాణం కుదేలు చేసినా నష్టపోయింది దళితులే. ఇన్ని చేసి కూడా ఆయన నా ఎస్సీ, నా ఎస్టీ అని జపం చేస్తుంటారు.వీటన్నిటితో పాటు తెలుగు నేల ఎన్నడూ కనీ వినీ ఎరుగని రీతిలో దళితులపై దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, అత్యాచారాలు, శిరోముండనాలు, మూత్ర విసర్జనల సంఘటనలు వైసీపీ పాలనలోనే జరిగాయి. మాస్క్ అడిగినందుకు నర్సీపట్నంలో డాక్టర్ సుధాకర్‌ను పెడ రెక్కలు విరిచి అరెస్టు చేశారు, పిచ్చోడు అన్న ముద్ర వేసి, మరణానికి కారణమయ్యారు. మాస్క్ పెట్టుకోలేదన్న కోపంతో చీరాలలో కిరణ్ బాబు అనే యువకుడిని పోలీసులు కొట్టి చంపారు. కడప పశుసంవర్ధక శాఖ అధికారిగా పని చేసిన డాక్టర్ అచ్చెన్నను హత్య చేశారు. కాకినాడలో వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు తన డ్రైవర్ సుబ్రహ్మణ్యంను చంపి కారులోనే డోర్ డెలివరీ చేశారు. సీతారాంపురంలో ఇసుక ట్రాక్టర్లు అడ్డుకున్న నేరానికి వరప్రసాద్‌ను పోలీస్ స్టేషన్‌లోనే శిరోముండనం చేశారు. పుంగనూరులో దళిత నాయకుడు వెంకటరమణ కాళ్ళూ చేతులూ కట్టి, నోట్లో గుడ్డలు కుక్కి, కొట్టి పోలీసులే వీడియో తీసి వైసీపీ నాయకులకు పంపారు. కృష్ణాయపాలెంలో ఎస్సీలపై ఎస్సీ అట్రాసిటీ కేసు పెట్టి, దళితులకు బేడీలు వేసి బస్సుల్లో తిప్పారు, జైలుకు పంపారు. ఒంగోలులో నూకానమ్మ అనే అంగన్‌వాడీ కార్యకర్తను ట్రాక్టర్‌తో గుద్దించి చంపారు. గుంటూరులో రమాకాంత్ భూక్యా అనే గిరిజన మహిళను వడ్డీ డబ్బులు కట్టలేదని ట్రాక్టర్‌తోనే తొక్కించి హత్య చేశారు. 'జై జగన్' అని అననందుకు జమలయ్య అనే బీసీ నాయకుడు పీక కోశారు. కంచికచర్లలో శ్యాం కుమార్ అనే దళితుడ్ని కిడ్నాప్ చేసి, కొట్టి, దాహం అని అడిగితే, మూత్ర విసర్జన చేశారు. నంద్యాల నాగమ్మ, పులివెందుల మహాలక్ష్మి, కర్నూల్ హాజీరా వంటి అభాగ్య మహిళలపై అత్యాచారాలు జరిగాయి. ఇళ్ళ స్థలాల పేరిట ఎసైన్డ్ భూములు కబ్జా చేశారు. అమరావతిలో కౌలు ఎగ్గొట్టారు. ఇన్ని ఘోరాలు, నేరాలు జరిగినా, అధికార హోదాలో మంత్రులు కానీ, ముఖ్యమంత్రి కానీ పరామర్శించిన దాఖలాలు లేవు. వారికి భరోసా ఇచ్చిన సందర్భం లేదు. అయినా వైసీపీ ప్రభుత్వం దళిత స్లోగన్ వీడ లేదు. దీని అర్థం, పరమార్థం ఏమిటంటే, భూమి సూర్యుని చుట్టూ తిరిగినట్లు, రేపటి ఏపీ ఎన్నికల ముఖచిత్రం దళితుల చుట్టూనే తిరుగుతోంది. మహాభారతంలో కుంతీదేవి ఐదుగురు పాండవులకు అన్నం పెడుతూ సగ భాగం భీమసేనుడికి, మరో సగభాగం మిగిలిన నలుగురు పాండవులకు పెడుతుంది అంటారు. కురుక్షేత్ర యుద్ధంలోనూ భీమసేనుడి పాలు సగ భాగం. మిగిలిన పాండవులది సగ భాగం. ప్రతిపక్ష పార్టీ కూడా భీమసేనుల వంటి దళిత సమూహాన్ని చేరదీసి బాధ్యతలు అప్పగించాలి. ఇంకా స్పష్టంగా చెప్పాలంటే, మహాభారత యుద్ధంలో దుర్యోధనుడు గద పడితే భీముడు కూడా గదే పట్టాడు. బాణం పట్టలేదు. కర్ణుడు బాణం పడితే, అర్జునుడు కూడా బాణమే పట్టాడు. గద పట్ట లేదు. రేపటి 2024 ఏపీ ఎన్నికల యుద్ధంలో ప్రతిపక్ష పార్టీలు కూడా అధికార పార్టీ చేపట్టిన 'నా ఎస్సీ, నా ఎస్టీ' ఆయుధాన్ని పట్టాలి. అప్పుడే 'ధర్మ యుద్ధం' గెలిచేది!

## ఆరుట్ల గ్రామంలో మల్ రెడ్డి రంగారెడ్డికి మద్దతుగా ప్రచారం



ఇబ్రహింపట్నం నవంబర్ తేదీ 16 ప్రజాపాలన ప్రతినిధి :మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో ఇబ్రహీంట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి మద్దతుగా ఆరుట్ల గ్రామ శాఖ అధ్యక్షుడు రావుల బాషా కార్యదర్శి దానరవెుని రవేష్ ముదిరాజ్ అధ్వర్యంలో బారి ఎత్తున కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి విధులు అన్ని తిరుగుతూ ప్రతి గడప దగ్గరకు వెల్లి మల్ రెడ్డి రంగారెడ్డి కి మద్దతుగా చేయి గుర్తుకు ఓటువేసి మల్ రెడ్డి రంగారెడ్డి ని గెలిపించాలని ప్రచారం చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాదగోని జంగయ్య గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి కి నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్న మల్ రెడ్డి రంగారెడ్డి అన్న ఏ గ్రామానికి వెల్లిన ప్రజలు బారి ఎత్తున స్వాగతం పలుకుతూ బ్రహ్మ రథం పడుతున్నారు అన్నారు రెబల్ గా నామినేషన్ వేసిన అభ్యర్థులు పోటీ నుండి తప్పు కావటంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఇంకా హుషారుగా ప్రచారం చేస్తూ మల్ రెడ్డి రంగారెడ్డి గెలుపే లక్ష్యంగా పని చేస్తున్నారు ఇబ్రహీంట్నం నియోజకవర్గం లో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వర్గాలుగా విడిపోయి నాయకులు ఎవ్వరికీ వారే యమునా తీరే అన్నట్టు పని చేసే వారు అన్నారు ఇప్పుడు మల్ రెడ్డి రంగారెడ్డి అన్న వర్గాలు లేకుండా అందరి నాయకులను కలుపుకొని పోవటంలోవిజయం సాధించాడు జరగబోయే అసెంబ్లీ ఎన్నకల్లో బారి మెజార్టీ తో గెలుపొంది విజయం సాధించటం కాయం ఇబ్రహీంట్నం గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరటం కాయం అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్సుంకరి పాండు గౌడ్మంచాల మండలం కిషన్ సెల్ మండలం అధ్యక్షుడుకావలి బుగ్గ రాములు కంబాల పల్లి బుగ్గ రాములుమాజీ సర్పంచ్ అనంగాల్ల యాదయ్య, గుడ్డీ మల్ల చెంద్రయ్యఅంతటి రాజు గౌడ్ మర సురేష్,చిమర్ల క్రాంతి కుమార్ గౌడ్ వస్పరి కుమార్, దాసర మొని అశోక్ ముదిరాజ్,నుకం. రాయుడు, ముదిరాజ్, గుడ్డీ మల్ల శ్రీనివాస్,లచ్చగారి. జంగ రెడ్డి, కొల్లోజు సత్యం చారి,కొండురి లింగం, మారగోని శివ గౌడ్,చీరాల జగన్, రావుల సైదులు, గుడ్డీ మల్ల జంగయ్య, నుకం. యాదయ్య, నుక%శీ%. మల్లేష్, తదితరులు పాల్గొన్నారు

## ప్రతిఒక్కరిని పేరు పెట్టి పిలిచే నాయకుడు సండ్ర..

**రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి..**



తల్లాడ, నవంబర్ 16 (ప్రజాపాలన న్యూస్): సత్తుపల్లి నియోజకవర్గంలో ఏ ఊరికి వెళ్లినా ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య గ్రామంలో ప్రతి ఒక్కరిని పేరు పెట్టి పిలిచే అంత పరిచయాలు ఉన్నాయని రాజ్యసభ సభ్యులు బండి పార్థసారధి రెడ్డి అన్నారు. గురువారం తల్లాడ మండలంలో ఆయన విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఎమ్మెల్యే అభివృద్ధి చేశారన్నారు. కారు గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, జడ్పిటిసి దిరిశాల ప్రమీల, నాయకులు రెడ్డెం వీర మోహన్ రెడ్డి, దుగ్గిదేవర వెంకట్ లాల్, ధూపాటి భద్రరాజు, దిరిశాల దాసు రావు, దగ్గుల శ్రీనివాస్ రెడ్డి, గరిడేపల్లి వెంకటేశ్వర జివిఆర్ తదితరులు పాల్గొన్నారు.

## చామకూర మల్లారెడ్డికి పూర్తి మద్దతు తెలిపిన సాయి హిల్స్ కాలనీ ప్రజలు




వేడిపల్లి, నవంబర్ 16 (ప్రజాపాలన ప్రతినిధి) పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో డివిజన్లోని సాయి హిల్స్ కాలనీ వారు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాదా సభకు ముఖ్య అతిథులుగా మేడ్చల్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి చామకూర మల్లారెడ్డి, మేయర్ జక్క వెంకట్ రెడ్డి,డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్,గ్రంథాలయ చైర్మన్ దర్గా దయాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ పథకాలు చేపట్టబోయే అభివృద్ధి పనులను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి మల్లారెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలని, కేసీఆర్ ను మూడవ సారి ముఖ్యమంత్రి చేయడానికి మీరందరూ కారు గుర్తుకు ఓటు వేయాలని కాలనీ వాసులను అభ్యర్థించారు. 25వ డివిజన్ ప్రజా ఆశీర్వాదా సభలో సాయి హిల్స్ కాలనీ వాసులు ఏకగ్రీవంగా కారు గుర్తుకు ఓటు వేస్తామని లిఖితపూర్వకంగా రాసిచ్చారు.

## బండారి లక్ష్మారెడ్డికి సంపూర్ణ మద్దతు తెలిపిన శ్రీ సాయి వెల్ఫేర్ అసోసియేషన్



మేడిపల్లి, నవంబర్ 16 (ప్రజాపాలన ప్రతినిధి) నాచారం డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సాయి జెన్ శేఖర్ ఆధ్వర్యంలో శ్రీ సాయి నగర్ సాయి వెల్ఫేర్ అసోసియేషన్ వారు ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని అత్యంత భారీ మెజారిటీతో గెలుపిస్తామంటూ తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా తమ కాలనీలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రాన్ని బండారి లక్ష్మారెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూతనకు టికెట్ రాగానే ఉప్పల్ నియోజకవర్గ అభివద్ధి కొరకు సీఎం కేసీఆర్ తో మాట్లాడి రూ 50 కోట్ల నిధులు మంజూరు చేపించానని, ఎన్నికల తర్వాత టెండర్ పిలిచి ఆ పనులు మొదలు పెడతామని తెలిపారు. మీరు ఆరోగ్య సమస్యతో గాంధీ, ఉస్మానియాకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఉప్పల్ నియోజకవర్గానికి 100 పడకల ఆసుపత్రి తీసుకొచ్చానన్నారు. మీ సమస్యలన్నీ పరిష్కారం అవ్వాలంటే ఉప్పల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపిస్తే, ఎమ్మెల్యే హెూదాలో అధికారులని తన వెంటే తీసుకొచ్చి కాలనీలోని సమస్యలన్నీ దగ్గరుండి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

## కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాలు, ప్రజలకు మేలు.

**పామెన భీమ్ భరత్ ను గెలిపించండి.**

**చేవెళ్ల సర్పంచ్ బండారి శైలజ ఆగిరెడ్డి,**

**పి ఎస్ ఎస్ చైర్మన్లు దేవర వెంకటరెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి.**



చేవెళ్ల నవంబర్16 (ప్రజాపాలన):కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టబోయే ఆరు గ్యారెంటీ పథకాలు ప్రజలకు మేలు చేస్తాయని చేవెళ్ల సర్పంచ్ బండారి శైలజ ఆగిరెడ్డి, దేవర వెంకటరెడ్డి భువన ప్రతాప్ గోనె ప్రతాప్ రెడ్డిలు అన్నారు. గురువారం చేవెళ్ల మండలంలో ఎన్నికల్లో భాగంగా తలారం దుద్దాగు మడికట్టు తంగడపల్లి గ్రామాలలో గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టబోయే ఆరు గ్యారెంటీ పథకాలను గడపగడపకు తిరుగుతూ వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో పది సంవత్సరాలు గడిచిన ఇలాంటి అభివృద్ధి జరగలేదని, కెసిఆర్ మాయమాటలు నమ్మి ప్రజలు మోసపోయారని, బిఆర్ఎస్ ప్రభుత్వం హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని అని, నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టిస్తానని , పది సంవత్సరాలు గడిచిన ఏ ఒక్క మండలంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టించిన దాఖలాలు లేవని, రైతులకు రుణమాఫీ చేస్తాను నమ్మబలికి, రైతులను నట్టేట ముంచిన టిఆర్ఎస్ ప్రభుత్వమని , యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా కాలక్షేపం చేస్తూ వాళ్ల జీవితాలతో ఆడుకుంటున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో ఇందిరా గాంధీ భూమిలేని పేదలకు పంచిన భూములను, టిఆర్ఎస్ ప్రభుత్వం లాక్కొని అభివృద్ధి పేరుతో కార్పొరేట్ కంపెనీలకు అమ్ముకొని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనంతరం ఆరు గ్యారెంటీ పథకాలను చేస్తామని, ఈ ఆరు గ్యారెంటీ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేకూరుస్తాయని, అన్నారు. ఆరు గ్యారెంటీ పథకాలలో మహిళలకు ప్రతినెలా 2500 రూపాయలు, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సుల్లో ఉష్ణ ప్రయాణం, ప్రతి కుటుంబానికి 2 యూనిట్ల విద్యుత్, రైతులకు 15000 రూపాయలు , కాలు రైతులకు 12,000, వరి పంటకు అదనంగా 500 రూపాయలు ఇల్లు లేని పేదలకు ఇల్లు నిర్మించుకోవడానికి 5 లక్షల రూపాయలు ఉద్యమకారులకు 250ఇంటి రంగస్థలం రాజీవ్ ఆరోగ్య భీమా కింద 10 లక్షల రూపాయలను అందిస్తామని తెలిపారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ జూకాన్న అన్న గారి శ్రీకాంత్ రెడ్డి,డిసిసి ఉపాధ్యక్షుడు పడాల రాములు, ప్రధాన కార్యదర్శి పెంటయ్య గౌడ్, సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, మండలం మహిళా అధ్యక్షురాలు సమత రెడ్డి, ప్రధాన కార్యదర్శి గోనె సరిత రెడ్డి, మండల ఉపాధ్యక్షులు పాండు యాదవ్, మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్ మల్లేష్ అత్తిలి రవీందర్ రెడ్డి దుర్గాప్రసాద్ బేగారి శ్రీనివాస్ బ్యాగరీ రాములు తలారం సీనియర్ నాయకులు సంజీవ, సోషల్ మీడియా కన్వీనర్ మాణిక్యం, ఎంపిటిసి గుండాల రాములు, చేవెళ్ల ఉప సర్పంచ్ కంగి యాదయ్య, సిపిఐ నాయకులు రామస్వామి, భోజిరెడ్డి, కొండనోళ్ల రామిరెడ్డి, సత్తిరెడ్డి శ్రీశైలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వివిధ గ్రామాల ప్రజలు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## కారుకు ఓటు వేయండి అభివృద్ధికి పట్టం కట్టండి: అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి


మేడిపల్లి, నవంబర్ 16 (ప్రజాపాలన ప్రతినిధి) :కారు గుర్తుకు ఓటు వేసి తనను ఆశీర్వదించి గెలిపించి అభివృద్ధికి పట్టం కట్టాలని ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ప్రజలను కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి నియోజకవర్గంలోని హబ్సిగుడ డివిజన్ కాకతీయ నగర్, పి.ఎన్.టి కాలనీలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ, బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను అందజేస్తున్నారు. మరోపక్క మహిళా సోదరీమణులు బొట్టు పెట్టి, మంగళ హరతులిస్తూ లక్ష్మారెడ్డికి ఘనంగా స్వాగతం తెలిపారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రెండు నెలల క్రితం ఇక్కడ నడవడానికి దారి కూడా సరిగ్గాలేని పరిస్థితి ఉండేదని, తానే స్వయంగా వచ్చి పరిశీలించి రోడ్డు మరమత్తులు చేయించానని తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధి కొరకు కేసీఆర్ 40కోట్ల నిధులు మంజూరు చేశారని, ఎన్నికల తర్వాత వాటి పనులు మొదలవుతాయన్నారు. ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరూ బీఅర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి తనని భారీ మెజార్టీతో గెలిపిస్తే, మీ ఎమ్మెల్యే గా సంబంధిత అధికారులను తీసుకొచ్చి దగ్గరుండి మీ సమస్యలన్నీ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాగిడి లక్ష్మారెడ్డి, సోమిరెడ్డి పాల్గొన్నారు.
























# మధిర మండలం పలు గ్రామంలో భట్టికి జై కొట్టిన జనం



మధిర రూరల్ నవంబర్ 16 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలో పలు గ్రామంలో భట్టికి మద్దతు పలికిన సిపిఐ, తెలుగుదేశం శ్రేణులుభట్టి కి మద్దతుగా జాలుమడిలో ప్రచారం చేసిన సోనియాగాంధీ సన్నిహితురాలు డాక్టర్ యశోదర కాంగ్రెస్ నేతలు స్వర్గీయ బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి, వేమిరెడ్డి కృష్ణారెడ్డి లకు నివాళు లర్పించి జాలిముడిలో ప్రచారం ప్రారంభించిన భట్టి మంగళ హారతులు పట్టి స్వాగతం పలికిన మహిళలుభట్టి విక్రమార్క పై బంతిపూల వర్షం కురిపిస్తూ అభిమానం చాటుకున్న కాంగ్రెస్ శ్రేణులుకాంగ్రెస్ జెండాలతో అలంకరించిన ట్రాక్టర్ నడుపుతూ వినూత్న ప్రచారం చేసిన సీఎల్పీ నేత భట్టిలిఎన్నికల ప్రచార ర్యాలీలో భట్టిని హక్కున చేర్చుకున్న అన్నదాతలు, ఆడబిడ్డలులిసీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఈ మాట్లాడుతూ ఎన్నికలు కోసం సీఎం కేసీఆర్ చెప్పేటివన్నీ గాలి కబుర్లు కాంగ్రెస్కు గాలి కబుర్లు చెప్పడం రాదు. పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో భూమి పంచారా? ఇండ్లు ఇచ్చారా? ఎందుకు ఓటెయ్యాలి? బిఆర్ఎస్ చేసిన అభివృద్ధి శూన్యం పది సంవత్సరాల బడ్జెట్ తాకట్టు పెట్టి తెచ్చిన 5 లక్షల కోట్ల అప్పు బిఆర్ఎస్ పాలకులు దొరలు కలిసి దోపిడీ చేసి ప్రజలను అన్యాయం చేశారుడబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వకపోగా ఇందిరమ్మ ఇండ్ల కార్పొరేషన్ ఎత్తివేసిన దుర్మార్గుడు కేసీఆర్ పేదలకు 10 ఏండ్లుగా జానెడు జాగా ఇంటి స్థలం ఇవ్వని కెసిఆర్ ఈ రాష్ట్రానికి అవసరమా?బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇవ్వకపోవడంతో ఒకే గదిలో రెండు మూడు కుటుంబాలు కాపురాలు చేసుకోవాల్సిన దుస్థితి నెలకొన్నదితెలంగాణ తెచ్చుకుంది ఎవరికోసం ప్రజల కోసమా? దొరల కోసమా?పది ఏండ్ల సంపద ఎవరి జేబుల్లోకి వెళ్లిందో ప్రజలు ఆలోచన చేయాలి. అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని గ్యారెంటీ కార్డు పై సంతకం పెట్టి ప్రజలకు హామీ ఇస్తున్నాము బిఆర్ఎస్ పాలకులకు ఇలా ఇవ్వడానికి ధైర్యం ఉన్నదా?కాంగ్రెస్ కట్టిన సాగునీటి ప్రాజెక్టుల తోనే రైతులకు అందుతున్న సాగునీరుకాళేశ్వరం తో ఒక ఎకరానికైనా అదనంగా నీరు ఇచ్చారా?ప్రజల సంపద ప్రజలకు పంచే ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకుందాం వారు తెలిపారు ఈ కార్యక్రమంలో పలు గ్రామాలు సర్పంచులు కాంగ్రెస్ నాయకులు అభిమానులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## మధిర లో బీజేపీ ఎన్నికల ప్రచారం



మధిర రూరల్ నవంబర్ 15 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికల ప్రచారంలో భాగంగా వివిధ వర్గాలకు చెందిన పెద్దలను కలసి వారి అశీసులు తీసుకుంటున్న బీజేపీ మధిర అసెంబ్లీ అభ్యర్థి, పెరుమాళ్ళపల్లి విజయరాజు, మరియు బీజేపీ ముఖ్యనాయకులు ఎస్సీ కాలనీలో కుశనపల్లి గంగులు మరణ వార్త తెలిసి వారి పార్ధివాదేహాని, సందర్శించి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతినీ వ్యక్తం చేయటం జరిగింది,ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు పాల్గొన్నారు

## ప్రభాకర్ గెలిస్తేనే ఉప్పల్ అభివృద్ధి: ఎంపీ డాక్టర్ లక్ష్మణ్





మేడిపల్లి, నవంబర్ 16 (ప్రజాపాలన ప్రతినిధి): ఒక్కసారి ఉప్పల్ ఎమ్మెల్యేగా ప్రభాకర్ కు అవకాశం ఇస్తేనే ఎంత అభివృద్ధి చేశాడో చూశారు. ఇంకో ఒకసారి ప్రభాకర్ ను ఆశీర్వదించి బిజెపికి ఓటు వేసి ప్రభాకర్ ను గెలిపించాలని రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె లక్ష్మణ్ ప్రజలు కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉప్పల్లో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్విఎస్ఎస్ ప్రభాకర్ నిర్వహించిన రోడ్ షో లో రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గం మొత్తం మంచినీటి కటకట లేకుండా చేశాడు. ఉప్పల్ కారిడార్ సాధించాడు. చర్లపల్లి రైల్వే స్టేషను అభివృద్ధి చేయించాడు. ఉప్పల్ కారిడార్ వల్ల ఉప్పల్ వాసులు నష్టపోకుండా తగిన పరిహారం అందేలా చేశాడు. కరోనా సమయంలో ప్రభాకర్ ఎంతో మంది ప్రాణాలు కాపాడాడు. తెలంగాణలో అవినీతి, అసమర్ధ ప్రభుత్వం పోవాలి. కరోనా కాలంలో బీజేపీ నాయకులు కార్యకర్తలు సేవ చేశారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన ఆయుష్మాన్ భారత్ ను అమలు చేయకుండా పేదల ఉసురుపోసుకున్న కేసీఆర్ ను గద్దె దించాలని ప్రజలను కోరారు. కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఉచిత వైద్యం అందుబాటులోకి తెస్తే, తెలంగాణ ప్రభుత్వం ప్రైవేటు ఆసుపత్రులకు మేలు చేసే కార్యక్రమం చేశారు. బిజెపి కార్యకర్తలు ప్రాణాలకు తెగించి కరోనా బాధితులకు అండగా నిలిచారు. ఉప్పల్లో ఇతర పార్టీల నుంచి పోటీ చేస్తున్న వాళ్లు అక్రమ సంపాదనకు దాచుకునేందుకు, మరింత దోచుకునేందుకు వస్తున్నారు. ప్రజలు తస్మాత్ జాగ్రత్త. ముప్పై ఏళ్ల రాజకీయం లో ఒక్క అవినీతి మరక కూడా లేని ప్రభాకర్ ను గెలిపించండి. మీ కోసం పని చేస్తాడు. ఉప్పల్ ను అభివృద్ధి చేస్తాడు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలి. ఉప్పల్లో ప్రభాకర్ ను గెలవాలని లక్ష్మణ్ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బండారు శ్రీవాణి వెంకటరావు, కక్కిరేణి చేతన హరీష్, అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి పరమేశ్వర్ రెడ్డి ఇంటింటా ప్రచారం



మేడిపల్లి, నవంబర్ 16 (ప్రజాపాలన ప్రతినిధి): ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మందుముల పరమేశ్వర్ రెడ్డి నియోజకవర్గంలోని ఏఎస్ రావు నగర్ డివిజన్ కమల నగర్లో పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ, ఎన్నికల మేనిఫెస్టో కాంగ్రెస్ పార్టీ అమలు చేసే ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరిస్తున్నారు.కాంగ్రెస్ గెలిస్తే వచ్చే పథకాలతో పాటు కాంగ్రెస్ వస్తే కుషాయిగూడ వరకు మెట్రో సౌకర్యం అందుబాటులోకి వస్తుందని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని, ఒకసారి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని, చేయి గుర్తుకు ఓటు వేసి, తనను గెలిపించాలని పరమేశ్వర్ రెడ్డి ప్రజలను కోరుతున్నారు.

## బిఆర్ఎస్ మద్దతు ఇవ్వండి.. కారు గుర్తుకే ఓటెయ్యండి




మధిర నవంబర్ 15 ప్రజాపాలన ప్రతినిధి: మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో తిరుగుతూ బి ఆర్ఎస్ కి మద్దతు ఇవ్వండి కారు గుర్తుకే ఓటు వేయాలని మున్సిపాలిటీలో పలు వార్డుల్లో తిరుగుతూ ప్రతి ఇంటికి బి ఆర్ఎస్ ప్రభుత్వం పెట్టే సంక్షేమాలు ప్రజల్లో మేలు చేసే పథకాలని ఎన్నికల ప్రచారం చేస్తూ నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి శ్రీ లింగాల కమల్ రాజు గెలుపే లక్ష్యంగా మహిళలతో కమల రాజు కుమార్తె లింగాల అభిజ్ఞ కెసిఆర్ మేనిఫెస్టో వివరాలను ఓటర్లకు వివరిస్తూ ప్రచారం చేయటం జరిగినది ఈ సందర్భంగా ఓటర్లను తన తండ్రికి ఒక అవకాశం ఇవ్వండి మీ అందరికీ అందుబాటులో ఉండి ఈ నియోజకవర్గానికి అన్ని రకాల అభివృద్ధి సంక్షేమ పథకాలు తీసుకుని వచ్చి మీ అందరి సేవకుడిగా పని చేస్తాడని కనుక మా నాన్నగారి కి మద్దతు ఇవ్వాల్సిందిగా మా మా నాన్న గుర్తు కారు గుర్తు మీద ఓటు వేసి గెలిపించగలరని అభ్యర్థించడం జరిగినది ఈ రకంగా మర్యాదపూర్వకంగా ఓట్లు అభ్యర్థించడం చూసిన ఓటర్లు అభిజ్ఞను అభినందిస్తూ మద్దతు తెలియజేయడం జరిగినది ఈ కార్యక్రమాన్ని బిఆర్ఎస్ నాయకులు కనుమూరి వెంకటేశ్వరరావు అప్పారావు రామారావు మున్సిపల్ కౌన్సిలర్ ధీరావత్ మాధవి కపిల్వాయి జగన్మోహన్రావు మధిర మాజీ జడ్పిటిసి ప్రియాంక మహిళా అధ్యక్షురాలు భోగ్యం ఇందిరా మరియు పట్టణ నాయకులు పాల్గొనడం

## బిజెపికి చిత్తశుద్ధి ఉంటే వర్గీకరణ చేపట్టి ఓట్లు అడగాలి : ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ



హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి): బిజెపికి చిత్తశుద్ధి ఉంటే వర్గీకరణ చేపట్టి ఓట్లు అడగాలని,మంద కృష్ణ మాదిగ సౌత్ ఇండియా లోని మాదిగ కులస్తుల గౌరవాన్ని బి.జె.పి. పార్టీ వద్ద తాకట్టు పెట్టాడని, మాదిగ కులస్తులను బి.ఆర్.ఎస్., కాంగ్రెస్ పార్టీలకు దూరం చేసి ఒక మతతత్వ పార్టీ అయిన బిజెపి కి మద్దతు ఇచ్చెలా మంద కృష్ణ మాదిగ వ్యవహారశైలి ఉందని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ అన్నారు... సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ మాట్లాడుతూ 10 సంవత్సారాల నుండి అధికారంలో ఉన్న బిజెపి పార్టీకి ఇన్ని రోజులు గుర్తుకు రాని ఎస్.సి. రిజర్వేషన్ వర్గీకరణ తెలంగాణ ఎన్నికల సందర్భంగా ఇప్పుడు గుర్తుకు వచ్చిందని ఆయన ఎద్దేవా చేశారు... ట్రిబుల్ తలాక్, 370 జిఓ రద్దు సమయంలో లేని కమిటీలు ఎస్.సి. రిజర్వేషన్ వర్గీకరణ సమయంలో ఎందుకని ఆయన ప్రశ్నించారు... ఎస్.సి. రిజర్వేషన్ వర్గీకరణకు అనుకూలంగా బి.ఆర్.ఎస్. ఎమ్.పి. లు పార్లమెంట్ లో మాట్లాడారు అన్నారు... బిజెపి కి చిత్తశుద్ధి ఉంటే వర్గీకరణ చేసి మాదిగల ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు... రెండు తెలుగు రాష్ట్రాలలో మాదిగ కులస్తులను ఐక్యం చేస్తూ ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్లే విధంగా కార్యాచరణ రూపొందిస్తామని ఆయన తెలిపారు...ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు రమేష్ మాదిగ, మాతంగి ఓదెలు నరసింహులు, షోలేం రాజ్, శ్రీధర్, విజయ్, ఆనంద్, ప్రవీణ్, నాగరాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## డా" బి. ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

### ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రంగారెడ్డి జిల్లా నాయకులు



చేవెళ్ల నవంబర్16(ప్రజాపాలన): ఆల్ ఇండియా అంబేద్కర్ యువ సంఘం, రంగారెడ్డి జిల్లా కమిటీ అధ్యక్షులు బేగరి ప్రభాకర్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి బెగారీ మహేష్ పాల్గొన్నారు.అనంతరం జిల్లా కమిటీ సభ్యులతో కలిసి కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసే అన్ని రాజకీయ పార్టీలకు మా డిమాండ్స్ తెలియజేశారు. 75 సంవత్సరాల భారతదేశంలో దళితులను వీడని అంటరానితనం పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఎన్ని ప్రభుత్వాలు మారినా అంటరానితనం, అణచివేత, భౌతిక దాడులు, అన్యాయాలు, అవినీతి దళిత సమాజాన్ని పీడిస్తుంది . కావున భవిష్యత్తులో ఏర్పడే ప్రభుత్వాలు కుల రహిత సమాజం కోసం మరియు సామాజిక, ఆర్థిక,రాజకీయ, వైద్య, విద్య రంగాలల్లో పూర్తిస్థాయిలో సమాన అవకాశాలు కల్పించాలని ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం తరపున డిమాండ్ చేస్తున్నాం.అంటరాని నిషేధ చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలి. కులరహిత సమాజం కోసం ప్రభుత్వ ఆధ్వర్యంలోనే విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహించాలి.ఎస్సీ /ఎస్టీ అట్రాసిటీ బాధితులకు ప్రభుత్వమే పూర్తిస్థాయిలో రక్షణ కల్పించాలి. విద్యా, వైద్యానికి జాతీయం చేయాలి. కొత్త రేషన్ కార్డులను వెంటనే మంజూరు చేయాలి. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దళితులందరికీ దళిత బంధు పథకము ఎస్సీ కార్పొరేషన్ మరియు చిన్న వ్యాపారాలు చేసుకోవడానికి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా లోన్ సదుపాయం కల్పించాలి. ఈ కార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి మహేష్, జిల్లా అధ్యక్షులు బేగరి ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షులు తెరుపల్లి ప్రవీణ్, మైలారం సుబ్రహ్మణ్యం, పంబల రవీందర్,కోశాధికారి యంజాల వినోద్,మొయినాబాద్ మండల అధ్యక్షులు పానగారి యాదగిరి, చేవెళ్ల మండల అధ్యక్షులు మల్లేపల్లి శ్రీనివాస్, రవి, రాజేందర్ రెడ్డి, శివకుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలి: జిల్లా ఎస్పీ కే సురేష్ కుమార్



ఆసిఫాబాద్ జిల్లా నవంబర్ 16 (ప్రజాపాలన,ప్రతినిధి) : ఈనెల 30న జరగనున్న శాసనసభ ఎన్నికల్లో ఓటు హక్కు ఉన్న జిల్లా ప్రజలు తమ ఓటును ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకుండా స్వచ్ఛంగా నిర్భయంగా వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ కే సురేష్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజల చేతిలో ఆయుధం లాంటి ఓటు హక్కును ప్రజలందరూ నిర్భయంగా వినియోగించుకోవాలని అన్నారు. దానికోసం పోలీస్ శాఖ,ఎన్నికల సంఘం, ప్రజలందరికీ అండగా ఉంటుందని పేర్కొన్నారు. జిల్లాలో ఎలాంటి హింసాత్మక సంఘటనలు లేకుండా ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించడం కోసం కేంద్ర సిఆర్పిఎఫ్ బలగాలను కూడా వినియోగిస్తున్నట్లు పేర్కొన్నారు. కుయుక్తులతో అభ్యర్థులను, ఓటర్లను భయభ్రాంతులకు గురిచేయాలని ప్రయత్నిస్తున్న మావోయిస్టులకు తగిన జవాబు ఇవ్వడానికి పోలీస్ శాఖ సిద్ధంగా ఉందన్నారు. పోలీసులు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి, సహకరిస్తారని తెలిపారు.

## తెలంగాణలో కాషాయ జెండా ఎగరడం ఖాయం..

### ప్రచారంలో రామలింగేశ్వరరావు, రామారావు..



తల్లాడ, నవంబర్ 16 (ప్రజాపాలన న్యూస్): రానున్న ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాషాయ జెండా ఎగరడం ఖాయమని బిజెపి సత్తుపల్లి నియోజకవర్గ అభ్యర్థి నంబూరు రామలింగేశ్వర రావు అన్నారు. గురువారం తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో బిజెపి మండల అధ్యక్షులు అపతి వెంకట రామారావు ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర నాయకులు కనకాల వెంకటరామయ్య, భాస్కర్ వీరవరాజు పాల్గొని ఓట్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలాజీ, కృష్ణారావు, సుధాకర్, రమేష్, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## ఆలోచింపజేసిన బండి పార్థసారధి రెడ్డి ప్రసంగం..



తల్లాడ, నవంబర్ 16 (ప్రజాపాలన న్యూస్): రాజ్యసభ సభ్యులు బండి పార్థసారధి రెడ్డి గురువారం తల్లాడ మండలంలో పర్యటించారు. బీఆర్ఎస్ పార్టీ సత్తుపల్లి అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్యను గెలిపించాలని కోరుతూ రాజకీయ పరంగా తొలిసారిగా తల్లాడ మండలానికి వచ్చిన ఆయనకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగం సభికులను ఆలోచింపజేసింది. ఆయన జీవిత చరిత్ర, కుటుంబ నేపథ్యం, విద్యాభ్యాసంలో ఒడిదుడుకులు, వ్యాపారంలో ఎదిగిన ఆయన తీరు అక్కడికి వచ్చిన వారిని ఆలోచనలో నెట్టేసాయి. ఆయన మాట్లాడనుతున్నంతసేపు ప్రజలందరూ ఓపికగా దీర్ఘ ఆలోచనతో విన్నారు. జీవితంలో జరిగిన సత్యాలు తెలియజేయడంతో నాయకులు, ప్రజలను ఆలోచింపజేసే విధంగా ఉన్నాయి. ఏదిఏమైనప్పటికీ రాకరాక వచ్చిన బండి పార్థసారథి రెడ్డి ప్రసంగం ప్రజల్లో నూతన ఆలోచనలు రావడంలో ఎటువంటి సందేహం లేదు.

# ఐదోసారి సీఎం...అవుతారా..?



భోపాల్, నవంబర్ 16, : శివరాజ్‌సింగ్ చౌహాన్.. ఈ పేరు మధ్య ప్రదేశ్ రాజకీయాల్లో సంచలనం. మూడు దశాబ్దాల రాజకీయ జీవితం.. 13 ఏండ్లకే ఆర్ఎస్ఎస్‌లోకి ఎంట్రీ. అనంతరం ఒకటీ కాదు రెండు కాదు ఏకంగా నాలుగుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేశారు. తాజాగా మధ్యప్రదేశ్‌లో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలో మరోసారి విజయఢంకా మోగించి.. ఐదోసారి సీఎం పదవిని చేపట్టాలని ఉవ్విళ్లూరుతున్నారు. మధ్యప్రదేశ్‌లోని ఓ సాధారణ కుటుంబంలో జన్మించిన చౌహాన్.. తిరుగులేని నేతగా ఎదిగారు. నాలుగుసార్లు సీఎం పదవిని చేపట్టడం అంతా అషామాషీ విషయం కాదనే చెప్పాలి. ఇదిలావుంటే.. శివరాజ్‌సింగ్చౌహాన్ సెహూర్ జిల్లాలోని జైట్ గ్రామంలో ప్రేమ్ సింగ్ చౌహాన్, సుందర్ బాయి చౌహాన్ దంపతులకు మార్చి 5, 1959న జన్మించారు. భోపాల్‌లోని మోడల్ హయ్యర్ సీనియర్ సెకండరీ స్కూల్‌లోవిద్యాభ్యాసం చేశారు. అనంతరం ఇదే భోపాల్‌లోని బర్కతుల్లా యూనివర్సిటీ నుంచి తత్వశాస్త్రంలో మాస్టర్స్ డిగ్రీని కంప్లీట్ చేశారు. అయితే శివరాజ్ సింగ్ చౌహాన్ తన 13 సంవత్సరాల వయస్సులోనేరాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్)లో చేరారు. దానికి అనుబంధంగా విద్యార్థి విభాగమైన ఏబీవీపీలో పలు హోదాల్లో విద్యార్థి నేతగా సేవలందించారు. అనంతరం 1990లో బుద్ని నియోజకవర్గం నుంచి తొలిసారిగా శివరాజ్ సింగ్ చౌహాన్ అసెంబ్లీకి తొలిసారిగా ఎన్నికలయ్యారు. అదే సంవత్సరం విదిశ నియోజకవర్గం నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. అలా శివరాజ్ సింగ్ బీజేపీలో క్రియాశీలకరాజకీయాల్లో చురుకైన పాత్ర పోషించారు. అనంతరం 2005లో తొలిసారిగా బీజేపీ తరపున శివరాజ్ సింగ్ చౌహాన్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. అలా వరుసగా మూడుసార్లు సీఎం పీఠాన్నిశివరాజ్ సింగ్ అధిష్ఠించారు. అయితే 2018 ఎన్నికల్లో తొలిసారిగా మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ పూర్తిస్థాయి మెజారిటీని సాధించలేకపోయింది. దీంతో అక్కడ కమలనాథ్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అయితే అప్పటికే సీఎం కమలనాథ్, ఎంపీ జ్యోతిరాదిత్య సింధియాకు మధ్య తీవ్ర విబేధాలు నెలకొన్నాయి. ఈ క్రమంలో ఏడాది తిరగకముందే జ్యోతిరాదిత్య సింధియాబీజేపీలోకి తన అనుచర ఎమ్మెల్యేలను తీసుకుని జంప్ అయ్యారు. దీంతో మరోసారి బీజేపీ నేతృత్వంలో శివరాజ్ సింగ్ చౌహాన్ ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టారు. ఇంతవరకు బాగానే ఉంది. కానీ ప్రస్తుతంమధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. కాంగ్రెస్, బీజేపీలు పోటాపోటీగా ప్రచారం నిర్వహిస్తున్నాయి. ఇరు పార్టీలు తిరిగి అధికారం చేజిక్కించుకోవాలని విశ్వప్రయత్నాలు చేస్తున్నాయి. ఈక్రమంలోనే శివరాజ్ సింగ్ చౌహాన్ ఐదోసారి సీఎం పీఠంపై కన్నేశారు. అందుకోసం అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులను గెలిపించుకునేందుకు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. కేవలం జాతీయ నేతల ఇమేజ్‌పై ఆధారపడకుండా రాష్ట్రంలో సొంత ఇమేజ్‌తో శివరాజ్ సింగ్ మధ్యప్రదేశ్ రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు. ఏదిఏమైనప్పటికీ మధ్యప్రదేశ్‌లో శివరాజ్ సింగ్ చౌహాన్ ఐదోసారి సీఎం పదవిచేపడతారా.? లేదా..? అన్నదాని కోసం వేచిచూడాల్సిందే.

## ప్రచారంలో బిజెపి అభ్యర్థి దయానంద్ గౌడ్



ఇబ్రహింపట్నం నవంబర్ 16 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్ మంచాల మండలం నోముల గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా వినూత్నంగా పెళ్లి బస్సులో ప్రయాణికుల్ని కలిసి ప్రచారం నిర్వహించారు. కమలం పువ్వు గుర్తుకు ఓటువేసి బిజెపి పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారికి విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణ ప్రచారంలో కనిపించని ఏపీ బీఆర్ఎస్ అధ్యక్షుడు



హైదరాబాద్, నవంబర్ 16, :తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. అధికార బీఆర్ఎస్ కాంగ్రెస్, బీజేపీ అగ్రనేతలు వరుసగా ర్యాలీలు, సభలు, రోడ్ షోలతో హోరెత్తిస్తున్నారు. విరామం లేకుండా నియోజకవర్గాలను చుట్టేస్తున్నారు. ఒకరిపై ఒకరు మాటల తూటాలు పేల్చుకుంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారం పీక్ స్టేజ్ కు చేరింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 24 నియోజకవర్గాల్లో సీమంధ్ర ప్రభావం ఉంటుంది. ప్రతి ఎన్నికల్లో సెటిలర్లు ఎవరివైపు మొగ్గు చూపితే, ఆ పార్టీనే అధికారంలోకి వస్తోంది. ఈ నేపథ్యంలో ఏపీ బీఆర్ఎస్ అధ్యక్షుడు తోట చంద్రశేఖర్ ఎక్కడ ? అన్న చర్చ మొదలైంది. తెలంగాణలో పార్టీ కమిటీలను ఏర్పాటు చేయకముందే ఏపీ శాఖకు అధ్యక్షుడిగా తోట చంద్రశేఖర్ ను నియమించింది బీఆర్ఎస్. అక్కడి నుంచి బీఆర్ఎస్ లో చేరికలను పెద్ద ఎత్తున ప్రోత్సహించింది. ఏపీలో అన్ని స్థానాల్లో పోటీ చేస్తామని, విశాఖ స్టీల్ ప్రైవేటుపరం కాకుండా బీఆర్ఎస్ అడ్డుకుంటుందని ఘనంగా ప్రకటించారు. ఆ తరువాత ఏపీలోని బీఆర్ఎస్ శాఖ అసలు ఉందో లేదో తెలియనంతగా సైలెంట్ అయిపోయింది. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతుండటంతో ఏపీ బీఆర్ఎస్ అధ్యక్షుడు తోట చంద్రశేఖర్ ఎక్కడున్నారన్న ప్రశ్నలు వస్తున్నాయి. గ్రేటర్ హైదరాబాద్ తో పాటు సీమాంధ్రులు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ప్రచారం చేయాల్సిన తోట చంద్రశేఖర్, ప్రచారాల్లో ఎక్కడా కనిపించడం లేదు. బీజేపీకి ప్రధాని మోడీ, హోం మంత్రి అమిత్ షా, ఇతర జాతీయ నేతలు ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల తరపున రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ, ఇతర రాష్ట్రాల నేతలు ప్రచారం చేస్తున్నారు. బీఆర్ఎస్ మాత్రం కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులతోనే ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఎన్నికల సమయంలో తెలంగాణలో పార్టీకి అండగా నిలవాల్సిన ఏపీ బీఆర్ఎస్ అధ్యక్షుడు తోట చంద్రశేఖర్ ఏమయ్యారు ? ప్రచారంలో ఎందుకు కనిపించడం లేదు ? అసలు ఆయన పార్టీలో ఉన్నారా ? లేదా ? ఉంటే గ్రేటర్ హైదరాబాద్ లో ఎందుకు ప్రచారం చేయలేదన్న ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి. తెలంగాణ సెంటిమెంట్ కారణంగానే ఎన్నికల ప్రచారానికి పార్టీ ఆయన్ను ఉపయోగించుకోలేదా ? తోట చంద్రశేఖర్ ను పార్టీని ఎన్నికలకు దూరంగా ఉండాలని చెప్పిందా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బలమైన సామాజికవర్గానికి చెందిన తోట చంద్రశేఖర్ సేవలు వినియోగించుకుంటే మంచిదన్న అభిప్రాయం కొన్ని వర్గాల్లో ఉంది. భారత్ రాష్ట్ర సమితి ఆంధ్రప్రదేశ్ శాఖ అధ్యక్షుడిగా మాజీ ఐఏఎస్ అధికారి, సీనియర్ నేత తోట చంద్రశేఖర్‌ను ముఖ్యమంత్రి కేసీఆర్ నియమించారు. మహారాష్ట్ర కేడర్ ఐఏఎస్‌గా 23 ఏళ్లపాటు పనిచేసిన చంద్రశేఖర్ ఆ పదవికి రాజీనామా చేసి 2009లో ప్రజారాజ్యం పార్టీలో చేరారు. అదే ఏడాది జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో గుంటూరు లోక్‌సభ స్థానానికి పోటీ చేసి ఓడిపోయారు. 2014లో వైసీపీ అభ్యర్థిగా ఏలూరు లోక్‌సభ నియోజకవర్గం నుంచి రెండోసారి పరాజయం పాలయ్యారు. 2019లో జనసేన పార్టీ తరఫున గుంటూరు పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేసినా విజయం దక్కలేదు. ఏపీలోని బలమైన సామాజికవర్గానికి చెందిన ఆయనను పార్టీ రాష్ట్రశాఖ అధ్యక్షునిగా అధినేత కేసీఆర్ ప్రకటించారు.

## లింగాల కమల్ రాజుకు బ్రహ్మరథం పట్టిన ఎర్రుపాలెం మండల ప్రజలు



ఎర్రుపాలెం నవంబర్ 16 ప్రజాపాలన ప్రతినిధి నియోజవర్గ పరిధిలో పలు గ్రామాల్లో తిరుగుతూ బిఆర్ఎస్ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని మధిర గులాబీ జెండా ఎగరవేయాలి మూడోసారిగా హ్యాట్రిక్ కెసిఆర్ చూడాలని మన ప్రభుత్వంలోనే మేనిఫెస్టోలో పెట్టిన పది పథకాలను మన ప్రభుత్వం వచ్చాక అమలు చేసుకుందామని లింగాల కమల్ రాజు కోరారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకారు గుర్తుపై ఓటు వేసి ఒక్క అవకాశం నాకు ఇవ్వండి ఎన్నికల ప్రచారంలో భాగంగామళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీనే మధిర అసెంబ్లీపై కూడా గులాబీ జెండా ఎగరేస్తాంఎర్రుపాలెం మండలంలో ప్రారంభమైన లింగాల కమల్ రాజు ఎన్నికల ప్రచార కార్యక్రమంమండలంలో పలు గ్రామాల్లో అపూర్వ స్వాగతం పలు గ్రామాల్లో ప్రజలు స్వాగతం పలికారు ప్రజలకు ఓటు అడుగుతూ నేనున్నా మీకు అండగా నాకు మద్దతు తెలపండి అంటూ ప్రజల దగ్గర ఓటు ద్వారా నాకు మద్దతు తెలిపి కారు గుర్తుకే ఓటేయాలని వారు తెలిపారు గుంటుపల్లి గోపవరం గ్రామం నుండి గురువారం నాడు బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారం ప్రారంభమైంది ఈ ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజు పాల్గొని కారు గుర్తుపై ఓటేసి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. మూడు సార్లు ఎమ్మెల్యేగా బట్టి విక్రమార్క ని గెలిపించిన అభివృద్ధి కోసం ఇక్కడ ప్రజల సమస్యల పరిష్కారానికి చేసింది శూన్యమని ఈ ఒక్కసారి కారు గుర్తుపై ఓటు వేసి నాకు అవకాశం ఇవ్వాలని ప్రజలను ఆయన కోరారు. మళ్లీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీ నే అని మధిర అసెంబ్లీపై కూడా ఎక్కడ ప్రజలందరి సహకారంతో గులాబీ జెండా ఎగరేస్తామన్నారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు

# 18 మద్యం డిస్టిలరీలపై నిఘా



హైదరాబాద్, నవంబర్ 16, :తెలంగాణలో ఎన్నికలు ఇంకొద్ది రోజులే ఉన్నందున ముఖ్యమైన తాయిలాల్లో ఒకటైన మద్యం పంపకాలపై ఎన్నికల సంఘం ఫోకస్ చేసింది. తాజాగా ఎన్నికల సంఘం కీలక ఆదేశాలు ఇచ్చింది. ఈ ప్రకారం తెలంగాణలోని 18 మద్యం డిస్టిలరీలపై నిఘా పెట్టినట్లుగా ఎక్సైజ్ శాఖ జాయింట్ కమిషనర్ సురేశ్ తెలిపారు. ఇందుకోసం మొత్తం 10 టీమ్ లను ఏర్పాటు చేసి.. ఒక్కో టీమ్ కి ఎక్సైజ్ సూపరింటెండెంట్‌ను ఇన్‌ఛార్జిగా నియమించినట్లు సురేశ్ తెలిపారు. రాష్ట్రంలోని 18 డిస్టిలరీలను అధికారుల టీమ్స్ ఆకస్మికంగా తనిఖీ చేశాయని, లిక్కర్ ఉత్పత్తి, సప్లై, సంబంధిత రిజిస్టర్లను పరిశీలించినట్లు చెప్పారు. రికార్డులన్నీ సక్రమంగానే ఉన్నాయని, అధికారుల పరిశీలనలో తేలిందని సురేశ్ వెల్లడించారు. మద్యం డిస్టిలరీల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి వాటిని ఎక్సైజ్ శాఖ హెడ్ ఆఫీస్ కు కనెక్ట్ చేసినట్లుగా ఆయన వెల్లడించారు. నిరంతరం సీసీటీవీ కెమెరాలను పరిశీలించడం సహా.. మద్యం అక్రమ రవాణా జరగకుండా నిఘా పెట్టినట్లుగా జాయింట్ కమిషనర్ సురేశ్ వెల్లడించారు. మరోవైపు, ఎన్నికల ప్రవర్తన నియమావళిలో భాగంగా ఇప్పటి వరకు రూ.53,18,37,638 విలువ గల నగదు సీజ్ చేసినట్లుగా అధికారులు తెలిపారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ లో భాగంగా ఎఫ్.ఎస్.టి, పోలీస్, ఎక్సైజ్, ఎస్.ఎస్.టి అధికారులు ఏర్పాటు చేసిన 18 ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్ ల వద్ద ఈ మొత్తం విలువ గల నగదు, బంగారం తదితర సామాగ్రిని సీజ్ చేశారు. ఇందులో రూ.21,82,79,365 నగదు ఉండగా ఇతర విలువైన వస్తువులు 31,35,58,273 విలువగలవి ఉన్నాయి. ఇందులో ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ ల ద్వారా రూ.3,57,32,450 నగదు, ఇతర సామాగ్రిని సీజ్ చేశారు. ఎస్.ఎస్.టీ టీమ్ ల ద్వారా రూ.14,52,000 నగదు, ఇతర సామాగ్రిని సీజ్ చేశారు. పోలీస్ అధికారుల ద్వారా రూ.49,46,53,188 విలువైన నగదు, ఇతర సామాగ్రిని సీజ్ చేశారు. పోలీస్, ఎక్సైజ్ శాఖ లు సంయుక్తంగా రూ.3,56,34,955 విలువ గల 64,964 లీటర్ల లిక్కర్ ను సీజ్ 711 కేసులు బుక్ చేసి 502 మందిని అరెస్ట్ చేశారు. 23,28,16,464 రూపాయల విలువ గల 447 కేజీల మెటల్స్ బంగారం, సిల్వర్ ఇతర వస్తువులను సీజ్ చేశారు. ఎన్.డి.పి.ఎస్ కింద 3,29,92,521 రూపాయల విలువ గల 1262 కిలోల గంజాయి, డ్రగ్స్ ను సీజ్ చేశారు. ఉచితాల కింద 55,24,754 రూపాయల విలువ గల జాఫ్రాన్ -15, ల్యాప్ టాప్ లు -14, పి.డి.ఎస్ రైస్ 428.520, శారీస్, కుర్తాలు -1878, సెల్ ఫోన్లు-380, మిక్సర్, గ్రైండర్, 72 గ్యాస్ స్టవ్ లను సీజ్ చేశారు. పోలీస్ శాఖ ద్వారా రూ.19,89,847 విలువైన 13,611 లీటర్ల లిక్కర్ ను సీజ్ చేసి 319 కేసులను బుక్ చేసి 277 మందిని అరెస్ట్ చేశారు. ఎంసీసీ ఉల్లంఘన కింద 69 కేసులను బుక్ చేసి 10 ఎఫ్.ఐ.ఆర్ లు, 241 పోలీస్ ప్రొహిబీషన్ కేసులను నమోదు చేశారు. ఎక్సైజ్ శాఖ ద్వారా రూ.3,36,62,808 విలువ గల 51,433 లీటర్ల లిక్కర్ ను సీజ్ చేశారు. రూ.56,30,509 విలువైన 231 కేజీల గంజాయిని సీజ్ చేసి 389 ప్రొహిబీషన్ కేసులు నమోదు చేసి 219 మందిని అరెస్ట్ చేశారు.

# అడగడుగునా అభ్యర్థులకు చుక్కలు

అదిలాబాద్, నవంబర్ 16, :ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అధికార పార్టీ బీఆర్ఎస్ అభ్యర్థులకు అడుగడుగునా అడ్డంకులు ఎదురవుతున్నాయి. ఈ నియోజక వర్గం ఆ నియోజక వర్గం, ఈ గ్రామం.. ఆ గ్రామం అన్న తేడా లేదు. అన్ని చోట్లా అవే నిరసనలు, అవే ధర్నాలు. ఆందోళనలతో ఊరురా గో బ్యాక్ నినాదాలే వినిపిస్తున్నాయి. పదేళ్లుగా మా గ్రామాలకి ఏం చేశారో చెప్పాలంటూ నిలదీస్తున్నారు జనం. ముధోల్, ఖానాపూర్, మంచిర్యాల, బెల్లంపల్లి నియోజక వర్గాల్లో బలంగా నిరసనలు కొనసాగుతున్నాయి. వరుస నిరసన సెగలతో అసహనానికి గురవుతున్నారు నేతలు. ఇంకా పదిహేను రోజులే మళ్లీ మేమే గెలుస్తాం.. అప్పుడు మీ సంగతేంటో చూస్తాం అంటూ మాస్ వార్నింగ్‌లు సైతం ఇస్తున్నారు అభ్యర్థులు. మరో వైపు దాడులు ప్రతిదాడులతో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తుతున్నాయి. నిర్మల్ జిల్లాలోని ముధోల్, ఖానాపూర్ నియోజక వర్గాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు విఠల్ రెడ్డి, జాన్సన్ నాయక్‌లకు చుక్కలు చూపిస్తున్నారు జనాలు. ఎక్కడికి ప్రచారానికి వెళ్లిన మా గ్రామాలకు ఏం అభివృద్ధి చేశారో చెప్పాలంటూ నిలదీస్తున్నారు. స్థానికులకు ప్రతిపక్ష పార్టీల కార్యకర్తలు అండగా నిలవడంతో ఘర్షణలతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొంటున్నాయి. ముధోల్ నియోజక వర్గంలో అయితే అడుగడుగున ప్రచారానికి అడ్డంకులు ఎదురవుతుండటం, గ్రామగ్రామాన నిరసన సెగలు స్వాగతం పలుకుతుండటంతో ఎమ్మెల్యే అభ్యర్థి విఠల్ రెడ్డి అసహనం వ్యక్తం చేస్తున్నారు. తానూర్ మండల జోలా(కే), నర్సాపూర్ మండలంలోని గొల్లమడ గ్రామంలో బీఆర్ఎస్ అభ్యర్థి విఠల్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో నిర్వహించారు. రోడ్ షో స్థానిక యువకులు అడ్డుకోవడంతో స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఇక్కడి నుండి మొదలైన నిరసన జ్వాల బీఆర్ఎస్ ప్రచార రథ ఎక్కడికి వెళితే అక్కడ సాగుతూనే ఉంది. ఇదే ముధోల్ నియోజకవర్గంలోని తానూరు మండలం జాహౌల( బి) గ్రామం రోడ్ షోలో ను సేమ్ సీన్ రిపీట్ అయ్యింది. గ్రామంలో ప్రచారానికి వెళ్ళిన విఠల్ రెడ్డికి ఇక్కడ కూడా ఛేదు అనుభవం ఎదురైంది. 2017లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం ఒక ఎకరం భూమిని ఇచ్చిన నిర్వాసితులకు ఇప్పటి వరకు న్యాయం చేయలేదని డిమాండ్ చేస్తూ విఠల్ రెడ్డి ప్రచారాన్ని అడ్డుకున్నారు స్థానికులు. లోకేశ్వరం మండలం వాటోలి గ్రామంలోనూ ఇదే తంతు. విఠల్ రెడ్డి ప్రచారాన్ని స్థానికులు అడ్డుకోవడంతో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. ప్రచారంలో భాగంగా వటోలి గ్రామంలో బీఆర్ఎస్ అభ్యర్థి విఠల్ రెడ్డి ప్రసంగిస్తుండగా స్థానిక యువకులు అడ్డుకున్నారు. 10 ఏళ్లల్లో మా గ్రామం ఒక్కసారి కూడా గుర్తుకు రాలేదా అని నిలదీశారు. దీంతో సహనం కోల్పోయిన ఎమ్మెల్యే అనుచరులు స్థానికులతో వాగ్వాదానికి దిగారు. తోపులాటలో ఇద్దరికి గాయాలవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. అటు ముధోల్ మండలం గన్నొర గ్రామంలోను సేమ్ టూ సేమ్ సీన్. బీఆర్ఎస్ అభ్యర్థి విఠల్ రెడ్డి కి మద్దతుగా ప్రచారానికి వెళ్ళిన రమాదేవిని అడ్డుకున్నారు స్థానిక యువకులు, బీజేపీ శ్రేణులు. ప్రచారానికి ఎమ్మెల్యే విఠల్ రెడ్డి కాకుండా మీరెందుకు వస్తున్నారని నిలదీశారు. నచ్చ చెప్పే ప్రయత్నంచేస్తుండగా బీఆర్ఎస్ కార్యకర్తలు యువకులను నెట్టేయడంతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. సీన్ లోకి బీజేపీ ఎంట్రీ ఇవ్వడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. బీఆర్ఎస్ ? బీజేపీ కార్యకర్తల మధ్య తోపులాటకు దారితీసింది. నిరసన కారులను పోలీసులు చెదరగొట్టారు. అయితే పోలీసులు ఏకపక్షంగా బీజేపీ కార్యకర్తలను కొట్టారని ముధోల్ పోలీస్ స్టేషన్ ముందు బైటాయించి ఆందోళన చేపట్టారు బీజేపీ కార్యకర్తలు. ఒక్క ముధోల్ లో మాత్రమే కాదు, అటు మంచిర్యాల, ఖానాపూర్, బెల్లంపల్లి నియోజక వర్గాల్లోనూ సేమ్‌సీన్ కొనసాగుతోంది. మంచిర్యాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే దివాకర్ రావుకు నిరసనగా దండెపల్లి, హాజీపూర్ మండలాల్లో నిరసనలు కొనసాగుతున్నాయి. ఖానాపూర్‌లో బీఆర్ఎన్ అభ్యర్థి జాన్సన్ నాయక్‌కు వ్యతిరేకంగా కడెం మండలంలో వరుస నిరసనలు కొనసాగుతున్నాయి. కొత్త, పాత మద్దిపడగ గ్రామాల్లో జాన్సన్ ను అడ్డుకుని నిలదీశారు స్థానికులు. బెల్లంపల్లిలోను ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యకు నిరసన సెగలు తప్పడం లేదు. అయితే ఇంత జరుగుతున్నా.. ఇదంతా కామన్. మళ్లీ 15 రోజుల్లో మేమే అధికారంలోకి వస్తాం.

## సప్త సాగరాలు మలి భాగం ఏం చేస్తుందో..?

హేమంత్ ఎం రావు డైరెక్ట్ చేసిన సప్త సాగరాలు దాటి సినిమా సైడ్ , సైడ్ అంటూ రెండు భాగాలుగా రిలీజ్ చేస్తున్నారు. కన్నడ ప్రేక్షకుల తర్వాత తెలుగు ప్రేక్షకులు తన ప్రతిభ గుర్తించడంతో రక్షిత్ శెట్టి నటిస్తున్న సినిమాలు తెలుగులో కూడా రిలీజ్ అవుతున్నాయి. రక్షిత్ శెట్టి అంటే కేవలం రష్మికని ఎంగేజ్మెంట్ చేసుకున్న



వ్యక్తిగానే తెలుగు వాళ్లకు పరిచయం. కానీ అతను చేస్తున్న సినిమాలను చూశాక ఆ ఒపీనియన్ మారింది. రీసెంట్ గా సప్త సాగరాలు దాటి మొదటి బాగం తో ప్రేక్షకుల ముందుకు వచ్చిన రక్షిత్ శెట్టి కమర్షియల్ గా వర్క్ అవుట్ కాకపోయినా తెలుగు నుంచి మంచి రెస్పాన్స్ తెచ్చుకుంది. హేమంత్ ఎం రావు డైరెక్ట్ చేసిన సప్త సాగరాలు దాటి సినిమా సైడ్ సైడ్ అంటూ రెండు భాగాలుగా రిలీజ్ చేస్తున్నారు. సైడ్ ఆల్రెడీ సెప్టెంబర్ 1న రిలీజ్ చేశారు. ఇక ఇప్పుడు సైడ్ ఈ నెల 17న రిలీజ్ చేస్తున్నారు. కన్నడతో పాటుగా తెలుగు వెర్షన్ కూడా ఒకేసారి అందుబాటులోకి వస్తుంది. సైడ సినిమాను హడావిడిగా తెలుగులో రిలీజ్ చేశారు. కానీ సైడ్ ముందే అనుకుని మంచి ప్రమోషన్స్ చేస్తూ వదులుతున్నారు. సప్త సాగరాలు దాటి సైడ్ థియేటర్ లో మిస్సైన వారు ఓటీటీ లో చూస్తున్నారు. సినిమా ఒక మంచి ప్రేమ కావ్యం గా తెరకెక్కించాడు దర్శకుడు హేమంత్ ఎం రావు. సైడ్ తెలుగులో అంత గొప్ప రెస్పాన్స్ తెచ్చుకోకపోయినా సైడ్ కచ్చితంగా ఆడియన్స్ ని అలరిస్తుందని నమ్ముతున్నారు. అందుకే సైడ్ కోసం భారీ ప్రమోషన్స్ చేస్తున్నారు. సప్త సాగరాలు దాటి సైడ్ లో కేవలం లవ్ స్టోరీని చూపించిన దర్శకుడు సైడ్ లో రివెంజ్ స్టోరీని కూడా చూపించబోతున్నాడని తెలుస్తుంది. సైడ్ లో రుక్మిని వసంత్ హీరోయిన్ గా నటించగా సైడ్ లో చైత్ర హీరోయిన్ గా నటిస్తుంది. కమర్షియల్ లెక్కలు ఎలా ఉన్నా సప్త సాగరాలు దాటి సైడ్ కొంతమందికి నచ్చింది. అయితే సైడ్ , సైడ్ లా కాకుండా ఎక్కువమంది ప్రేక్షకులను అలరిస్తుందా లేదా అన్నది చూడాలి. ఈ సినిమాను తెలుగులో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ రిలీజ్ చేస్తున్నారు. నవంబర్ 17న అజయ్ భూపతి మంగళవారం, విక్రాంత్ స్పార్క్ సినిమాలు రిలీజ్ అవుతున్నాయి. ఆ సినిమాల మధ్య రక్షిత్ సప్త సాగరాలు దాటి మలి భాగం నెగ్గుకు రాగలదా అన్నది చూడాలి.

## పాయల్ రాజ్ పుత్ పై డైరెక్టర్ సీరియస్!



రకంగా వెట మొదలైన విషయం తెలుసుకున్న పాయల్ అజయ్ కి ఫోన్ చేసి ఆఛాన్స్ నాకే ఇవ్వొచ్చు కదా అని అడిగిందిట. నువ్వు వెళ్లోంది తప్పుడు దారిలోనని మందలించాడా? అంటే అవుననే తెలుస్తోంది. ఇంతకీ పాయల్ పై సీరియస్ ఎందుకు అవ్వాల్సి వచ్చింది. అతను ఎవరు? అంటే అసలు వివరాల్లోకి వెళ్లాల్సిందే. పాయల్ రాజ్ పుత్ 'ఆర్ ఎక్స్ 100' చిత్రంతో టాలీవుడ్ కి పరిచయమైన సంగతి తెలిసిందే. ఇందులో హీరోయిన్ గా ఛాన్స్ ఇచ్చింది అజయ్ భూపతి. ఆయన వల్లే నటి అయింది. ఆ సినిమాకి ఎంతో మంది భామల్ని పరిశీలించి పాయల్ అయితే బాగుటుం దని తుదిగా ఎంపిక చేసారు. ఆ సినిమా సక్సెస్ అవ్వడంతో పాయల్ టాలీవుడ్ లో బిజీ అయింది. ఆ విజయంతో వరుస అవకాశాలు వచ్చాయి. అయితే ఆ ఛాన్సులను విజయాలుగా మలుచుకోవడంలో పాయల్ విఫలమైంది. సరైన కథలు..పాత్రలు ఎంపిక చేసుకోవడంలో తప్పటడుగులు పడ్డాయి. దీంతో అవకాశాలు తగ్గాయి. కొంత గ్యాప్ తర్వాత మళ్లీ పాయల్ తో అజయ్ భూపతి 'మంగళవారం' అనే లేడీ ఓరియెంటెడ్ సినిమా తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. ఇందులో హీరోయిన్ గా తొలుత కొత్త నాయికని తీసుకోవాలని చూస్తున్నారుట. ఆ రకంగా వెట మొదలైన విషయం తెలుసుకున్న పాయల్ అజయ్ కి ఫోన్ చేసి ఆఛాన్స్ నాకే ఇవ్వొచ్చు కదా అని అడిగిందిట. దీంతో ఆలోచించుకుని కొన్ని రోజుల తర్వాత అజయ్ 'ఆఫీస్ లో ఆడిషన్స్ జరుగుతున్నాయి. అలా ఆడిషన్ ఇవ్వడం..పాత్రకి సరిపోవడంతో మరో ఆలోచన లేకుండా మంగళవారం కోసం పాయల్ ని ఎంపిక చేసారుట. అలా అజయ్ తనికిచ్చిన సెకెండ్ ఛాన్స్ అని గర్వంగా చెబుతుంది పాయల్. అజయ్ భూపతి కెరీర్ ఆరంభం నుంచి తనకి ఇండస్ట్రీలో సపోర్ట్ గా ఉన్నారుట. సరైన పాత్రలు ఎంపిక చేసుకోవడంలో తప్పులు జరిగినప్పుడు ఫోన్ చేసి మందలించేవారుట. ఎలాంటి పాత్రలు చేయాలి? చేయకూడదు వంటి విలువైన సలహాలు ఆయన నుంచి పొందుతానని పాయల్ తెలిపింది.

## ఎన్టీఆర్ సినిమా.. 150 రోజుల వర్క్.. ఇది లెక్క..!



యంగ్ టైగర్ ఎన్టీఆర్ ప్రస్తుతం దేవర షూటింగ్ లో బిజీగా ఉన్నారు. ఆ సినిమా తర్వాత వార్ 2, ప్రశాంత్ నీల్ సినిమాకు డేట్స్ అడ్జెస్ట్ చేస్తారని తెలుస్తుంది. ఆ సినిమా తర్వాత వార్ 2, ప్రశాంత్ నీల్ సినిమాకు డేట్స్ అడ్జెస్ట్ చేస్తారని తెలుస్తుంది. వార్ 2 కోసం జనవరి 2024 నుంచి రెండు నెలలు.. ప్రశాంత్ నీల్ సినిమా కోసం మార్చి నుంచి డేట్స్ ఇచ్చినట్టు చెప్పుకుంటున్నారు. సలార్ 1 రిలీజ్ తర్వాత ప్రశాంత్ నీల్ ఎన్టీఆర్ సినిమా కోసం వర్క్ చేయాల్సి ఉంది. సలార్ 1 రిలీజైన నెక్స్ట్ డే నుంచి ఎన్టీఆర్ సినిమా స్క్రిప్ట్ వర్క్ మొదలు పెడతారని తెలుస్తుంది. సాధారణంగా నీల్ ఏదైనా సినిమాకు స్క్రిప్ట్ రెడీ చేయాలంటే 5 నెలలు టైం తీసుకుంటారట. 150 రోజుల్లో తను అనుకున్న కథను స్క్రీన్ ప్లేతో సహా సిద్ధం చేసి రెడీ చేస్తారట. సలార్ 1 పూర్తి కాగానే ఎన్టీఆర్ సినిమా కోసం ప్రశాంత్ నీల్ ప్లాన్ చేస్తున్నారు. ఈ క్రమంలో మార్చి నుంచి సెట్స్ మీదకు వెళ్లబోతున్న ఈ సినిమా కోసం డిసెంబర్ నుంచి స్క్రిప్ట్ రాసే ఆలోచనలో ఉన్నారట. ఆల్రెడీ కె.జి.ఎఫ్ 1, 2 తో తన టాలెంట్ చూపించిన ప్రశాంత్ నీల్ సలార్ 1 తో కూడా సత్తా చాటితే ఎన్టీఆర్ సినిమా మీద భారీ హైప్ వచ్చే ఛాన్స్ ఉంటుంది. ఆ అంచనాలను అందుకునేలా ప్రశాంత్ నీల్ ఎన్టీఆర్ కోసం అద్భుతమైన కథ రెడీ చేస్తున్నారట. సలార్ 1 తోనే సెన్సేషన్ రికార్డులను టార్గెట్ గా పెట్టుకున్న ప్రశాంత్ నీల్ తారక్ సినిమాతో దాన్ని మించే రికార్డుల మీద కన్నేసినట్టు తెలుస్తుంది. ఎన్టీఆర్ కూడా నీల్ తో సినిమా చేసేందుకు తనని తాను సిద్ధం చేసుకుంటున్నాడు. కె.జి.ఎఫ్ 1 అండ్ 2 లో గోల్డ్ మైన్స్ బ్యాక్ డ్రాప్ సినిమా తెరకెక్కించిన ప్రశాంత్ నీల్ సలార్ లో కోల్ మైన్ కాన్సెప్ట్ తో వస్తున్నట్టు తెలుస్తుంది. మరి ఎన్టీఆర్ సినిమా కోసం ప్రశాంత్ నీల్ ఎలాంటి కథ రెడీ చేస్తున్నాడా అని ఫ్యాన్స్ ఎగ్జైటింగ్ గా ఉన్నారు. దేవర సినిమాతో ఎన్టీఆర్ తన దమ్ము చూపించడానికి రెడీ అవుతుండగా నీల్ సినిమాతో నెవర్ బిఫోర్ రికార్డులను సృష్టించాలని ఉత్సాహంగా ఉన్నాడు తారక్. దేవర 2 పార్టులుగా వస్తుండగా వార్ 2 లో కూడా భాగం అవుతున్న ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ సినిమాతో కూడా పెద్ద ప్లానింగ్ తోనే ఉన్నాడని అర్థమవుతుంది.


సో రాబోయే ఈ సినిమాలతో ఎన్టీఆర్ ఫ్యాన్స్ అందరికీ ఫెస్టివల్ టైం అనే చెప్పొచ్చు.

## రాజశేఖర్ విలన్ ఆశలు..



ఒక ప్రత్యేకమైన గుర్తింపు అందుకున్న యాంగ్రీ మ్యాన్ రాజశేఖర్ అనంతరం మెల్లగా ఫామ్ కోల్పోయాడు. ఇప్పుడు ఆడియెన్స్ టేస్ట్ కు తగ్గట్టుగా సరైన కథలను సెలెక్ట్ చేసుకోలేక పోతున్నారు. సొంత బ్యానర్ లో కూడా సినిమాలు చేసే ప్రయత్నం చేస్తున్నారు కానీ ఏది పెద్దగా వర్కౌట్ కావడం లేదు. ఇక ఆయన సినిమాల్లో హీరో స్థాయి నుంచి పక్కకు జరిగి కీలకమైన పాత్రలలో కనిపిస్తే బెటర్ అనే కామెంట్స్ ఎక్కువగానే వచ్చాయి. రాజశేఖర్ కూడా ఎంతో కాలంగా సన్ ఆఫ్ సత్యమూర్తి లాంటి సినిమాల్లో ఉపేంద్ర చేసినటువంటి రోల్స్ చేయాలని అనుకుంటున్నాడు. కానీ ఆ రూట్లో కూడా రాజశేఖర్ కు సరైన అవకాశాలు రావడం లేదు. ఇక ఇప్పుడు రాజశేఖర్ విలన్ రోల్స్ చేసేందుకు కూడా సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. రీసెంట్ గా ఆయన కూతురు శివాత్మిక ఒక ఇంటర్వ్యూలో తండ్రి గురించి మాట్లాడుతూ.. నితిన్ హీరోగా చేస్తున్న ఎక్స్ ట్రా ఆర్డినరి మ్యాన్ లో నాన్న గారి స్పెషల్ క్యామియో కిక్కాస్ గా ఉండబోతుంది అంటూ ఆయన కేరెక్టర్స్ కి కూడా ఓపెన్ గా ఉన్నారని చెప్పింది. అంతే కాకుండా నచ్చిన పాత్రలు వస్తే విలన్ గా కూడా చేయడానికి రెడీ గా ఉన్నారు అని శివాని తెలియజేసింది. దీన్ని బట్టి రాజశేఖర్ బలమైన విలన్ పాత్రలు వస్తే చేయడానికి ప్రిపేర్ గా ఉన్నారని చెప్పవచ్చు. సీనియర్ హీరోలు నెగిటివ్ షెడ్ ఉన్న పాత్రలు చేయడం కొత్తేమి కాదు. ఇప్పుడు జగపతిబాబు అదే రూట్లో వెళుతున్న విషయం తెలిసిందే. ఒకప్పుడు హీరోగా కంటే విలన్ పాత్రలతోనే జగపతిబాబు మంచి ఆదాయాన్ని అందుకుంటున్నారు. ఇక ఇప్పుడు రాజశేఖర్ కాస్త ఆలోచించి విలన్ పాత్రలు సెలెక్ట్ చేసుకుంటే సినిమాల రిజల్ట్ తో సంబంధం లేకుండా అవకాశాలు అందుకునే ఛాన్స్ ఉంటుంది. ఇక రాజశేఖర్ సినిమాల్లో తన పాత్ర ఎంత బలంగా ఉందో జాగ్రత్తగా ఆలోచించి కథలను సెలెక్ట్ చేసుకుంటే బెటర్. మరి రాబోయే రోజుల్లో రాజశేఖర్ జగపతిబాబు తరహాలో.

## ఆ స్టార్ హీరోలిద్దరు నో చెబితే ఆయనోచ్చాడు!




చియాన్ విక్రమ్ కథానాయకుడిగా గౌతమ్ మీనన్ దర్శకత్వంలో తెరకెక్కిన 'ధృవ నక్షత్రం' ఎట్టకేలకు రిలీజ్ అవుతోన్న సంగతి తెలిసిందే. ఈనెల 24న ప్రేక్షకుల ముందుకొస్తుంది. ఇప్పటికే గౌతమ్ మీనన్ ప్రచారం పనుల్లో నిమగ్నమయ్యాడు. రిలీజ్ కి ఇంకా పది రోజులే సమయం ఉన్నా! అసలైన స్టార్ విక్రమ్ మాత్రం ఇంకా ప్రచార బరిలోకి దిగలేదు. ఆయన మౌనం దేనికి సంకేతం? అన్నది అర్థం కాని సందేహం. ఈ నేపథ్యంలో సినిమాకి సంబంధించి మరో ఇంట్రెస్టింగ్ అప్ డేట్ ఒకటొచ్చింది. ఇందులో హీరోగా తొలుత విక్రమ్ ని అనుకోలేదుట. సూర్య ని హీరోగా అనుకని కథ సిద్ధం చేసినట్లు గౌతమ్ మీనన్ తెలిపాడు. ఎందుకనో సూర్య ఈ కథని రిజెక్ట్ చేసాడుట. అటుపై ఇదే స్టోరిని సూపర్ స్టార్ రజనీకాంత్ కి నెరేట్ చేసారుట. ఆయన సానుకూలంగానే చేద్దాం అన్నారుట. కానీ చివరి నిమిషంలో ఆయన కూడా చేయలేదుట. దీంతో నేరుగా విక్రమ్ ని అప్రోచ్ అవ్వడం..ఆయన ఒకే చెప్పడం పట్టాలెక్కించడం జరిగిందని తెలిపారు. అయితే ఇప్పుడు విక్రమ్ ప్రచారంలో పాల్గొనకపోవడానికి...ఆ ఇద్దరు స్టార్లు రిజెక్ట్ చేయడానికి ఏదైనా సంబంధం ఉందా? అన్నది ఆసక్తికరంగా మారింది. ఈ చిత్రాన్ని గౌతమ్ మీనన్ ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించి తెరకెక్కించారు. సినిమా ప్రారంభమైన దగ్గర నుంచి పూర్తిచేసే వరకూ రకరకాల సవాళ్లు ఎదుర్కొన్నారు. షూటింగ్ సక్రమంగా జరగకపోవడం..అటుపై పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో జాప్యం ఇవన్నీ ఆటంకంగానే మారాయి. ఇప్పుడు విక్రమ్ ప్రచారానికి దూరంగా ఉండటం? వెనుక కారణాలు బయటకు రావకపోవడం. ఇదంతా ఓ మిస్టరీగా ఉంది. మరి ఈ మిస్టరీకి విజయం ఒక్కటే సమాధానం చెబుతుంది. గౌతమ్ మీనన్ కొంత కాలంగా సినిమాలు డైరెక్ట్ చేయడం కంటే నటనపై ఎక్కువ ఆసక్తి చూపిస్తున్న సంగతి తెలిసిందే.

## వేర్ ఈజ్ శ్రీ లీల.. మరీ ఇంత అన్యాయమా..?



టాలీవుడ్ లో ప్రస్తుతం బిజీ హీరోయిన్ గా వరుస సినిమాలు చేస్తున్న శ్రీలీల అక్టోబర్ నుంచి జనవరి వరకు నెలకో సినిమా రిలీజ్ పెట్టుకుంది. అమ్మడికి టైం అలా కలిసి వచ్చేస్తుంది అనుకోవచ్చు. దసరాకి భగవంత్ కేసరి అని వచ్చి సూపర్ హిట్ అందుకున్న శ్రీ లీల ఈ మంత్ ఎండ్ అంటే నవంబర్ 24న ఆదికేశవ్ సినిమాతో వస్తుంది. మెగా మేనల్లుడు వైష్ణవ్ తేజ్ హీరోగా శ్రీకాంత్ ఎన్ రెడ్డి డైరెక్ట్ చేసిన ఈ సినిమా రిలీజ్ హంగామా మొదలైంది. రీసెంట్ గా ఆదికేశవ్ ఇంటర్వ్యూ కోసం అంతా సెట్ చేయగా శ్రీ లీల మిస్ అయ్యిందని టాక్. ఓ పక్క బిజీ షెడ్యూల్ తో ఉండటం మరోపక్క సినిమా ప్రమోషన్స్ కమిట్ అవ్వడం వీటి మధ్య శ్రీ లీల టైమింగ్స్ సెట్ అవ్వట్లేదని తెలుస్తుంది. అయితే అక్టోబర్ లో రిలీజైన భగవంత్ కేసరి సినిమాకు మాత్రం ఏ చిన్న ఇంటర్వ్యూ మిస్ అవకుండా చేసింది శ్రీ లీల. ఆదికేశవ్ టైం కి వచ్చే సరికి ఆమె ప్రమోషన్స్ లో పాల్గొనలేకపోతుంది. ఆదికేశవ్ ప్రమోషన్స్ చేయాలనే టైం లో మహేష్ గుంటూరు కారం షూటింగ్ కోసం డేట్స్ అడ్జెస్ట్ చేసినట్టు తెలుస్తుంది. ఆదికేశవ్ టీం కి శ్రీ లీల అన్యాయం చేస్తుందని కొందరు అంటున్నారు. అయితే అది శ్రీ లీల ఇంటెషనల్ గా చేస్తుంది కాదు షెడ్యూల్ టైం అడ్జెస్ట్ చేయలేకనే ఆమె ఆదికేశవ్ ప్రమోషన్స్ లో కనిపించట్లేదని అంటున్నారు. మరి రిలీజ్ టైం దగ్గర పడుతున్న టైం లో శ్రీ లీల ఏదైనా టైం కేటాయిస్తుందేమో చూడాలి. సినిమాలో నటించిన నటీనటులు ఎంతమంది ఉన్నా హీరో హీరోయిన్ ప్రమోట్ చేస్తేనే అది ఆడియన్స్ కి రీచ్ అవుతుంది. ప్రస్తుతం సూపర్ ఫాం లో ఉన్న హీరోయిన్ శ్రీ లీల ప్రమోషన్స్ చేస్తే యూత్ ఆడియన్స్ లో మంచి బజ్ ఏర్పడే ఛాన్స్ ఉంటుంది.

## మంగళవారం" మేకింగ్ వీడియో రిలీజ్!




టాలీవుడ్ టాలెంటెడ్ డైరెక్టర్ అజయ్ భూపతి దర్శకత్వం లో తెరకెక్కిన లేటెస్ట్ మూవీ మంగళవారం. నవంబర్ 17, 2023 న వరల్డ్ వైడ్ గా థియేటర్ల లో రిలీజ్ కాబోతున్న ఈ సినిమా పై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. ఈ చిత్రం నుండి రిలీజైన ప్రచార చిత్రాలకి మంచి రెస్పాన్స్ రావడం మాత్రమే కాకుండా, మంచి హైప్ కూడా వచ్చింది. పాయల్ రాజ్ పుత్, నందిత శ్వేత, దివ్య పిళ్ళై, అజ్మల్ అమీర్, రవీంద్ర విజయ్, కృష్ణ చైతన్య, అజయ్ ఘోష్, శ్రావణ్ రెడ్డి తదితరులు కీలక పాత్రల్లో నటించిన ఈ చిత్రం కి కాంతారా ఫేమ్ అజనీష్ లోక్ నాథ్ సంగీతాన్ని అందించారు.తాజాగా ఈ చిత్రం కి సంబందించిన మేకింగ్ వీడియోను ను మేకర్స్ రిలీజ్ చేయడం జరిగింది. సినిమా కోసం ఎంతగా ఎఫర్ట్స్ పెట్టారు అనేది ఈ వీడియో ను చూస్తే తెలుస్తోంది. ముద్ర మీడియా వర్క్స్ మరియు ఏ క్రియేటివ్ వర్క్స్ బ్యానర్ లపై స్వాతి రెడ్డి, సురేష్ వర్మ లు నిర్మించిన ఈ చిత్రం కోసం ఆడియెన్స్ ఎంతగానో ఎదురు చూస్తున్నారు.



Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2/29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989